ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుప్రభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 4 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 44 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గ్రూప్-3 నోటిఫికేషన్‌లో మహిళా సమాంతర రిజర్వేషన్లు




2లో..

## రిజర్వేషన్లు ఉండాలంటే..

# కాంగ్రెస్ రావాలి

### సీఎం రేవంత్ రెడ్డి



**కరీంనగర్, మే 3 (అక్షరంన్యూస్)**

రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ రావాలి, దేశంలో రాహుల్ ప్రధాని కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రిజర్వేషన్లపై సర్జికల్ స్ట్రైక్ కు సిద్ధమవుతున్న మోడీ ని చిత్తుగా ఓడించాలని అన్నారు.బిజెపికి 2/3 మెజారిటీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని హిందుత్వాన్ని వ్యాపారంగా మార్చుకుంటున్న బిజెపితరిమి కొట్టాలని పిలుపునిచ్చారు కెసిఆర్ కుట్రలు గమనించే కమ్యూనిస్టులు కాంగ్రెస్ కు మద్దతును ఇస్తున్నారని పదేళ్ల పాటు కాంగ్రెసుదే అధికారంఉంటుందన్నారు. నేతకానీ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాట్లు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మోడీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు బండి కరీంనగర్ కు తెచ్చింది ఏం లేదు అన్నారు. గడిచిన 10 ఏళ్లలో నరేంద్ర మోడీ తెలంగాణకు గాడిది గుడ్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు

మిగతా 2లో..

## సింగరేణిపై చాలా పెద్ద

# కుట్ర జరగబోతుంది

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**రామగుండం, మే 3 (అక్షరంన్యూస్)**

సింగరేణి పై చాలా పెద్ద కుట్ర జరగబోతుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. మంచిగ ఉన్న సింగరేణిని ఒకప్పుడు ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఇప్పుడు మరోసారి నరేంద్ర మోదీతో కలిసి రేవంత్ రెడ్డి సింగరేణిని

మిగతా 2లో..

# రాష్ట్రంలో మండుతున్న ఎండలు

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్, మే 3 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగకు ప్రజలు విలవిలలాడిపోతున్నారు. మండుటెండలకు ఉక్కపోత కూడా తీవ్రమైంది. దీంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇవాళ రాష్ట్రంలో 46 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.పెద్ద పల్లి జిల్లాలోని మంథనిలో 46.7, జగి త్యాల జిల్లాలోని నేరెళ్లలో 46.7,

మిగతా 2లో..



# రాష్ట్రంలో కరెంట్ కోతలు లేనే లేవు

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 3 (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో కరెంట్ కోతలు లేనే లేవని, పీక్ డిమాండ్ లో కూడా నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేస్తుండగా బిఆర్ఎస్ నేతలు రాజకీయ పబ్బం గడుపు కోవడానికి అసత్య ప్రచారం చేయడాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తప్పుపట్టారు..కాంగ్రెస్ వస్తే కరెంటు పోతదని అసెంబ్లీ ఎన్నికల ముందు బి ఆర్ ఎస్ నేతలు చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టి ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణ ప్రజలు తిరస్కరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు మాత్రం ఇంకా బుద్ధి రాలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ లబ్దికోసం బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ పడితే అక్కడ వాళ్ల మీటింగ్లు, ప్రెస్మీట్లలో కరెంట్ కట్ అయినట్లు.. వాళ్లకు వాళ్లే నాటకాలు సృష్టిస్తున్నారని తెలిపారు. సూర్యాపేటలో, మొన్న మహబూబ్నగర్ కేసీఆర్ ఉన్నప్పుడే కరెంటు పోయిందని సోషల్ మీడియాలో లేని

మిగతా 2లో..



## ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా

# రాకేష్ రెడ్డి



**హైదరాబాద్, మే 3 (అక్షరంన్యూస్)**

నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేసేందుకు, పార్టీ అభ్యర్థిగా యువ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి పేరు ఖరారైంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. 2023 నవంబర్ 4వ తేదీన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాకేశ్ రెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. ఇక యువతలో

మిగతా 2లో..

## నాటి యూపీఏ దారిలో.

# నేటి దీదీ ప్రభుత్వం

### ప్రధాని నరేంద్ర మోదీ

కొల్‌కతా, మే 03: పశ్చిమ బెంగాల్‌లో మమత బెనర్జీ ప్రభుత్వం స్కామ్‌ల్లో రికార్డు సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ఈ ప్రభుత్వంలో వివిధ రంగాల్లో స్కామ్‌లు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొంజి స్కామ్, బొగ్గు అక్రమ రవాణా స్కామ్, రేషన్ పంపిణీ స్కామ్, ఉద్యోగ నియామకాల స్కామ్‌లు ఈ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్నాయని ఆయన వివరించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ ప్రభుత్వ హయాంలో 2జీ స్పెక్ట్రమ్ స్కామ్, కామన్వెల్త్ గేమ్స్ స్కామ్, చివరకు రక్షణ రంగంలో సైతం స్కామ్ జరిగిందని గుర్తు చేశారు. నాటి యూపీఏ ప్రభుత్వ బాటలోనే ఈ మమతా బెనర్జి పయనిస్తుందని ఆరోపించారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతల నివాసాలపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు జరిపిన దాడుల్లో కోట్లాది రూపాయిల నగదు పట్టుబడిన విషయాన్ని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు.అయితే ఈ స్కామ్‌లపై విచారణ జరపాలని కోల్‌కతా హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అయితే అధికార తృణమూల్ కాంగ్రెస్

మిగతా 2లో..



## కోడ్ ఉల్లంఘన.. అమిత్ షాపై

# కేసు నమోదు



**హైదరాబాద్, మే 3 (అక్షరంన్యూస్)**

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఆరోపిస్తూ అమిత్ షాపై కాంగ్రెస్ నేత జి.నిరంజన్ సీఈసీకి ఫిర్యాదు చేశారు. దీంతో హైదరాబాద్‌లోని మొఘల్‌పురా పోలీస్ స్టేషన్‌లో అమిత్ షాపై కేసు నమోదు చేశారు. దీనిపై విచారణ జరపాలని హైదరాబాద్ సీపీకి ఎన్నికల సంఘం ఆదేశించింది.మే1న హైదరాబాద్‌లోని పాతబస్తీ పర్యటన సందర్భంగా.. అమిత్ షా ఎలక్షన్ కమిషన్ రూల్స్ బ్రేక్ చేశారని కాంగ్రెస్ పీసీసీ వైస్ ప్రెసిజెంట్ జి.నిరంజన్ ఎన్నికల ప్రధాన అధికారికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి మాదవిలత, అమిత్ షా, కిషన్ రెడ్డి, రాజాసింగ్‌లు ఎన్నికల నియమాలు పట్టించుకోకుండా.. చిన్నారులతో ప్రచారం చేయించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే మొఘల్‌పురా పీఎస్‌లో వీళ్లపై కేసు నమోదైంది. A1గా యమాన్ సింగ్, A2 ఎంపీ అభ్యర్థి మాధవి లత, A3 అమిత్ షా, A4 కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, A5 ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్లను పోలీసులు చేర్చారు.

# రిజర్వేషన్లు ఉండాలంటే.. కాంగ్రెస్ రావాలి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా రాజారాంపల్లి, సిరిసిల్ల లో కాంగ్రెస్ జన జాతర సభ నిర్వహించారు. ఆశేష జనవాహినిని ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సహా ఏ విభజన హామీ కూడా నెరవేర్చని అసమర్థ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటును అవమానించేల మోడీ మాట్లాడారని, తలుపులు మూసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, తల్లిని చంపి బిడ్డను బతికించారని అవహేళన చేసిన ఘనుడు మోడీ అంటూ విమర్శలు గుప్పించారు. ఓట్ల కోసం హిందుత్వాన్ని వ్యాపారం చేసుకుంటున్న నీచమైన పార్టీ బిజెపి అంటూ ధ్వజమెత్తారు. దేవుని బొమ్మ చూపించి ఓట్లు అడుక్కునే నీచ రాజకీయాలు ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. అయోధ్యలో రాముని కళ్యాణం పూర్తి కాకముందే అక్షింతలు ఇంటి ఇంటికి పంపించి సంప్రదాయాలు మంటగలిపారని వ్యాఖ్యానించారు.

మనమందరం రాముని భక్తులం కాదా? మనం పండగలు చేసుకోవడం లేదా? గ్రామ దేవతలకు కళ్ళు కోడి కోయలేదా మనకా హిందుత్వం గురించి రాముని గురించి బిజెపి వాళ్ళు చెప్పేది అంటూ విమర్శించారు. రిజర్వేషన్లపై సర్జికల్ స్ట్రైక్ చేసి రద్దు చేసేందుకు మోడీ సిద్ధమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి 2/3 మెజారిటీ ఇస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారు. అందులో భాగంగానే 400 సీట్లు సాధించాలని మోడీ పదే పదే ప్రచారం చేస్తున్నాడని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని నేను ఆరోపిస్తే నాపై కేసులు పెట్టి నోటీసులు పంపారు.

కేసులకు భయపడే వ్యక్తిని కాదు. ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం కోసం ఎన్ని కేసులు పెట్టినా భరిస్తానని పునరుద్ఘాటించారు. బిజెపి బిజెపి జనగణను వద్దంటుంది. బీసీల రిజర్వేషన్ పెంచాలని బిసి జన గణన చేపట్టి బహుజనులకు న్యాయం చేయాలని రాహుల్ కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో బీసీ జన గణనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని అవమానించిన మోడీని స్థానిక ఎంపీ బండి సంజయ్ ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. మోడీ తెలంగాణకు గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదు అందుకే బండికి ఓటేయాలా అంటూ ప్రశ్నించారు. ఆనాడు అర గుండు బండిని పూర్తిగా గుండు అరవింద్ ను ఓడించారు. తెలంగాణ ప్రజలు వివేకవంతంతో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. బిజెపిని ఓడిస్తేనే రిజర్వేషన్లు కొనసాగుతాయని అందుకోసం మీరందరూ కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించాల్సిన సమయం ఆసన్నమైందనిఅన్నారు. మనం గెలవాలంటే బిజెపి ఓడాలి అందుకోసం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులంతా సైనికుల్లా వీరోచితంగా పోరాడాలని సూచించారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ లాంటి మహనీయుల ఆశయాలను పునికి పుచ్చుకున్న వాళ్ళం అన్నారు. అందుకే ప్రజాస్వామ్యం ఫరుడవిల్లెల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

. కెసిఆర్ బస్సు యాత్ర తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణలో పలు పార్లమెంట్ స్థానాల్లో బిజెపి బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్స్ అయ్యాయి అంటూ ఆరోపించారు. వాళ్ల గోడ మీద కాకి మా గోడ మీద వాలిన కాల్చిపడేస్తాం అన్నారు. రాబోయే ఎన్నికల్లో హంగు వస్తే తాము ప్రభుత్వంలో చేరుతామని చెప్తున్నారు అంటే వారి కుమ్మక్కు రాజకీయాలు తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇండియా కూటమిలోకి బిఆర్ఎస్ ను రానీయమంటూ కుండబద్దలు కొట్టారు.

కెసిఆర్ కుట్రలు గమనించే కమ్యూనిస్టులు కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి నెల రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు బాసటగా నిలిచామని పేర్కొన్నారు. రామప్ప శివుని సాక్షిగా ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ రైతన్నల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకున్నానని వివరించారు.

కరీంనగర్ చైతన్యవంతమైన జిల్లా చొక్కా రావు ఎమ్మెస్సార్ లాంటి ఉద్దండులైన వారిని గెలిపించారు. తెలంగాణ ఆకాంక్ష కోసం కేసీఆర్ ను సైతం గెలిపించారు. అదే కేసీఆర్ ను మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పారు. సెమీ ఫైనల్లో కేసీఆర్ ను ఓడించిన మీరు ఫైనల్ లో మోడీని ఓడించి దేశాన్ని సురక్షితంగా ఉంచాలని కోరారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ లను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని సీఎం కోరారు.

రాజారాంపల్లి, సిరిసిల్ల జనజాతర వేర్వేరు సభలలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యేలు విజయరామణారావ్, రాజ్ టాకూర్, వివేక్, వినోద్, ప్రేమ్ సాగర్ రావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ,పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీ, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు లతో పాటు కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణిపై చాలా పెద్ద
# కుట్ర జరగబోతుంది

ముంచేందుకు కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు దీని గురించి ఆలోచించాలని.. కార్మికుల పక్షాన ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

మంచిగ ఉన్న సింగరేణిని ఒకప్పుడు ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని కేసీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులు తెచ్చి సింగరేణిని నష్టాల్లోకి పంపించి.. దాన్ని మునగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. వాస్తవానికి సింగరేణి మన తెలంగాణ ఆస్తి అని.. వంద శాతం మనకే ఉండేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పు తెచ్చి సింగరేణిని నష్టాల్లోకి పంపించి.. ఆ అప్పు తిరిగి చెల్లించలేక 49 శాతం వాటాను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పిందే ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర అని పేర్కొన్నారు. అదే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు ఎన్నో లాభాలు తెచ్చామని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి.. 19 వేల మంది పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చామని.. సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( సిమ్స్ )పేరు మీద మెడికల్ కాలేజీ పెట్టుకున్నాం. ఆ మెడికల్ కాలేజీలో ఐదు శాతం కార్మికుల పిల్లలకే సీట్లు వచ్చేలా చేసుకున్నామని తెలిపారు. కానీ ఇప్పుడు సింగరేణికి పెద్ద ప్రమాదం రాబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని నదులను కేంద్రానికి అప్పజెబుతుంటే ఈ ముఖ్యమంత్రి సప్పుడు జేయడని కేసీఆర్ విమర్శించారు. కృష్ణానదిని తీసుకెళ్లి కేఆర్ఎంబీకి అప్పజెప్పిండని అన్నారు. ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్ట్ కట్టి గోదావరి నీటిని తమిళనాడు, కర్ణాటకకు ఇస్తానని ప్రధాని అంటుంటే.. ఈ ముఖ్యమంత్రి సప్పుడు లేదని మండిపడ్డారు. అదే తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ప్రధాని మోదీ ఇదే ప్రతిపాదన తెచ్చిండని తెలిపారు. అయితే.. కేసీఆర్ బతికి ఉండగా గోదావరి నీళ్లు తీసుకెళ్తే ఒప్పుకోనని చెప్పానని పేర్కొన్నారు. కానీ ఇవాళ ఈ ముఖ్యమంత్రి మౌనం వెనుక ఉన్న మతలబు ఏంటనేది ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. గోదావరి నది మన బతుకు.. దాన్నే తీసుకెళ్తా అంటే కాంగ్రెస్ గానీ, ముఖ్యమంత్రి గానీ ఎవరూ కూడా నోరు తెరిచి మాట్లాడే పరిస్థితి లేదని మండిపడ్డారు.

' ఇక్కడ ఉన్న ముఖ్యమంత్రి.. ప్రధానిని బడే భాయ్ అని అంటాడు. గుజరాత్ మోడల్ తెస్తా అంటడు. కానీ ఆ గుజరాత్‌లో పేదల సంక్షేమం చూడరు.. అక్కడ పెట్టుబడిదారుల రాజ్యమే తప్ప కార్మికులు, ప్రజలకు మాట్లాడే హక్కులు కూడా లేవు. ' అని కేసీఆర్ అన్నారు. ఇక మోదీ చోటే భాయ్.. అదే భారత దేశాన్ని మింగుతున్న అదానీ.. మోదీ అండదండలతో 14 లక్షల కోట్లకు పడగలెత్తిన ఆదానీ.. దేశంలోని అన్ని పబ్లిక్ సెక్టార్ రంగాలను కబలిస్తున్నాడు. టీవీ రంగం కావచ్చు.. కేబుల్స్ కావచ్చు.. ప్రతి రంగాన్ని కబలిస్తున్నాడు. దేశంలో ఉన్న ఓడ రేవులన్నీ కూడా ఆదానీకి అన్యక్రాంతమైపోయాయి. ఎయిర్‌పోర్టులను కూడా ఆదానీకే మోదీ అంకితం చేశాడు.' అని కేసీఆర్ తెలిపారు.

నేను సీఎంగా ఉన్న రోజుల్లో కరెంటు ఉత్పత్తి కోసం ఆస్ట్రేలియా నుంచి బొగ్గు దిగుమతి చేసుకోవాలని మోదీ చెప్పాడు. ఆస్ట్రేలియా నుంచి బొగ్గు తెచ్చేది ఎవరు ఆదానీ.. నరేంద్ర మోదీ తమ్ముడు. మన దగ్గర 4 వేలకు టన్ను దొరికే బొగ్గును.. అక్కడ 28 వేలకు టన్ను కొనమన్నాడు. కానీ నేను ఒప్పుకోలేదు. నా ప్రాణం పోయినా సరే ఒప్పుకోనని చెప్పా. నాకు సింగరేణి బొగ్గు ఉండగా.. నీ బొగ్గు ఎందుకు అని చెప్పిన. కానీ ఇవాళ ఇదే ముఖ్యమంత్రి పోయి స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఆదానీకి గేట్లు తెరిచి వచ్చిండు.. ఆదానీ మీరు తెలంగాణకు రండి.. నాలుగు చేతులతో దోచుకోండి అని సంతకాలు కూడా పెట్టి పిలిచివచ్చిండు. పార్లమెంటు ఎన్నికలు అవ్వడమే ఆలస్యం.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి సింగరేణిని ఊడగొడతరు. ఇది నిజమా కాదా అని ఇంటికి వెళ్లినంక చర్చ జేయండి. ముఖ్యమంత్రి ఆదానీని ఎందుకు పిలిచిండు.. నేనెందుకు రానివ్వలేదు అనేది ఆలోచన చేయాలని కేసీఆర్ సూచించారు.

తెలంగాణకు సింగరేణి కొంగుబంగారం. ఒక ఉద్యోగ వనరు. లక్షలాది మంది కార్మికులు, వారిని అనుసరించుకుని అనేక ప్రజలు బతికే ప్రాంతం సింగరేణి. దీన్ని ఇంకా విస్తరించాలి. బయ్యారం ఉక్కుగనులు గానీ, గోదావరి ఇసుక గనులు గానీ సింగరేణికే ఇవ్వాలని నేను సీఎంగా ఉన్నప్పుడు ఆలోచించినా. సింగరేణి డైరెక్టర్‌ను ఆస్ట్రేలియాకు, ఇండోనేసియాకు పంపించిన. ఆదానీ వెళ్లి కోట్లు గడిస్తుండు.. మనం వెళ్లి అక్కడ ఎందుకు పట్టుకోవద్దు.. సింగరేణి కంపెనీని ఆస్ట్రేలియా, ఇండోనేసియాలో పెట్టమని చెప్పిన. కానీ ఇవాళ ఆదానీ బొగ్గును తీసుకుందామని ఈ ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నాడు. ఇది తేడా. రాబోయే రోజుల్లో ఉన్న సింగరేణిని ఊడగొట్టి ఆదానీకి అప్పగిస్తే మన కార్మికుల నోట్లో మట్టి.. మన ప్రజల నోట్లో మట్టి. మొత్తం సింగరేణి ప్రాంతాల్లోని ప్రజల బతుకులు బొగ్గు అయ్యే పరిస్థితి ఉంటుంది. సింగరేణి కార్మికులు ఈ మాటను చైతన్యంతో ఆలోచించాలి. మీ నిర్ణయం అట్ల తీసుకోవాలి. ఇది చాలా ప్రమాదం. ఇవాళ మీరు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ను గెలిపిస్తే నేను కూడా ఏం చేయలేను. నావల్ల కూడా ఏం కాదు. కొప్పుల ఈశ్వర్ గెలిస్తే.. మొత్తం బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఎగిరి గంతేసి కొట్లాడి.. పీకపట్టుకుని మా సింగరేణిని ఎట్ల ముంచుతవని కొట్లాడతరు.' అని కేసీఆర్ తెలిపారు. సింగరేణిని కాపాడుకోవాలంటే.. బొగ్గు గని కార్మికుల పక్షాన ఉన్న కొప్పుల ఈశ్వర్ గెలవాలని అన్నారు.

# రాష్ట్రంలో కరెంట్ కోతలు లేనే లేవు

పోని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని వెల్లడించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చినప్పటి నుంచి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ కరెంట్ కోతలు లేవన్నారు.
ఎక్కడైనా సాంకేతిక కారణాలతో అంతరాయం తలెత్తినా.. వెంటనే విద్యుత్తు సిబ్బంది అక్కడ విద్యుత్తు సరఫరాను పునరుద్ధరిస్తున్నారని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే వాటిని కూడా ఉపేక్షించటం లేదన్నారు. వెంటనే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సిబ్బందిపై చర్యలు తీసుకుంటే కూడా బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తూ తప్పు పట్టడం దురదృష్టకరమన్నారు.
విద్యుత్తు పేరు మీద రాజకీయ పబ్బం గడుపుకోవాలనే ఆరాటం తప్పా, ప్రజలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలనే ఇష్టం లేనట్టుగా కనిపిస్తుంది అన్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రమంతటా అయిదు నెలల్లో చేసిన విద్యుత్తు సరఫరా, గత ప్రభుత్వం ఇచ్చిన దాని కంటే ఎక్కువ విద్యుత్తును సరఫరా చేశామని వివరించారు. 2022 డిసెంబర్ నుంచి 2023 ఏప్రిల్ వరకు మొత్తం 36,207 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరుగగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబర్ నుంచి 2024 ఏప్రిల్ 30 వరకు 38, 155 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా చేశామని తెలిపారు. ఒకే రోజున గరిష్టంగా 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ విద్యుత్ సరఫరా చేసిన చరిత్ర తమ ప్రభుత్వాన్నిదని వెల్లడించారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేయడంతో విద్యుత్తు డిమాండ్ సహజంగానే పెరిగిపోతుంద న్నారు. అక్కడక్కడ లోడ్ పెరిగితే ఒక్కోసారి ట్రిప్పు అవటం, సాంకేతిక అవాంతరాలు తలెత్తుతాయన్నారు. వాటిని ఎప్పటికప్పుడు మా విద్యుత్తు సిబ్బంది సమర్ధవంతంగా అధిగమిస్తూ ప్రజలకు అసౌకర్యం లేకుండా సత్వర సేవలు అందిస్తున్నారని తెలిపారు.

ఇంతకంటే ఏం ఆధారం కావాలి..?

'గత ఏడాది సరిగ్గా ఇదే టైమ్ లో అంటే ఏప్రిల్ 24 నుంచి ఏప్రిల్ 30 వరకు వారం రోజులు మండు టెండలున్నాయి. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 1369 సార్లు 11 కేవీ లైన్ ట్రిప్పింగ్లు అయ్యాయి. మొత్తం ఆ వారం రోజుల్లో 580 గంటలు విద్యుత్తుకు అంతరాయం వాటిల్లింది. ఇప్పుడు అదే గడిచిన వారంలో కేవలం 272 చోట్ల 11 కేవీ విద్యుత్తు సరఫరా ట్రిప్పు అయింది. కేవలం 89 గంటలు మాత్రమే అంతరాయం వాటిల్లింది అని" తెలిపారు. "గత ఏడాది అదే వారంలో లెక్కలు చూసుకుంటే అప్పుడు 301 ట్రాన్స్ ఫార్మర్లు ఫెయిలయ్యాయి. ఇప్పుడు కేవలం 193 ట్రాన్స్ ఫార్మర్లు ఫెయిలయ్యాయి. వాటిని కూడా వెంటనే మార్చి కొత్తవి బిగించి విద్యుత్తు పునరుద్ధరించాం. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వం మెరుగైన విద్యుత్తును సరఫరా చేస్తుందని ఇంతకంటే ఏం ఆధారం కావాలి.? అప్పుడు కరెంట్ కోత లేనేలేదని మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు వీటికేం సమాధానం చెపుతారని" ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిలదీశారు.

జీహెచ్ఎంసీ పరిధిలో ఎక్కడ విద్యుత్తు అంతరాయానికి సంబంధించిన ఫిర్యాదు వచ్చినా వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా 226 స్పెషల్ వ్యూ ఆఫ్ కాల్ టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరాను నిరంతరం పర్యవేక్షించటం జరుగుతోందన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చినా పరిష్కరించేందుకు ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్విరామంగా పని చేస్తోందన్నారు.

# కాంగ్రెస్‌తో ఉన్నది ఇసుక దొంగలు..
## హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

నల్లగొండ : కాంగ్రెస్ పార్టీతో ఉన్నది ఇసుక దొంగలు, కాంట్రాక్టర్లు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీతో మాత్రం అసలైన కార్యకర్తలు ఉన్నారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా పరిధిలోని చండూరులో నిర్వహించిన రోడ్ షోలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.

భువనగిరి పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగురబోతుంది. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. కానీ ఆ హామీలు అమలు కాలేదు. అయితే తిట్లు, లేకపోతే ఓట్లు కాంగ్రెస్ పని. మొదటి హామీ నెలకు రూ. 2500 మహిళలకు వేస్తాం అన్నారు. మహిళలకు రూ. 10 వేలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డది. రెండో హామీ రూ. 15 వేలు రైతు బంధు ఇవ్వలేదు. బీఆర్ఎస్ పార్టీ కరోనా కష్ట కాలంలో ఉద్యోగుల జీతాలు బంద్ పెట్టి రైతులను ఆదుకుంది అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీకి అందరి దేవుళ్ళ మీద ఒట్టు పెట్టిండు. రుణమాఫీ చేయకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి.. ఆయన చేస్తే నేను రాజీనామా చేస్తా. అన్ని హామీలు అమలు చేస్తే నేను రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేయను. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోసం కాంగ్రెస్ కు ఓటయ్యాలా..? ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలి. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ఓడిపోయినా ప్రభుత్వం పడిపోదు. పథకాల అమలుకు బీఆర్ఎస్ గెలవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ధరల పెరుగుదలకు కాంగ్రెస్ కారణం అయ్యింది అని హరీశ్ రావు మండిపడ్డారు.

చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫోర్జరీ సంతకం చేసి సస్పెండ్ అయినందుకు కాంగ్రెస్ పార్టీ ఆయనకు టికెట్ ఇచ్చిందా..? అని హరీశ్‌రావు నిలదీశారు. బీసీ బిడ్డ క్యామ మల్లేష్‌ను గెలిపించి బీసీల సత్తా చూపాలి. పదేండ్ల బీజేపీ పాలనలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదు. ధరల పెంపు, జీఎస్టీ, గ్యాస్ ధర పెంపు ఇలా అన్ని వ్యవస్థలు పతనం అయ్యాయి. కాంగ్రెస్ పాలనలో అన్ని బీఆర్ఎస్ పథకాలు మాయం అయ్యాయి. బీఆర్ఎస్ కార్యకర్తలను కోరుతున్నా.. తొమ్మిది రోజులు కష్టపడండి.. వచ్చే ఐదేళ్ళు మీ తరుపున కొట్లాడుతాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.



# రాష్ట్రంలో మండుతున్న ఎండలు

సూర్యాపేట జిల్లాలోని మునగాలలో 46.7, ఖమ్మం జిల్లాలోని పమ్మిలో 46.7, నల్లగొండ జిల్లా కామారెడ్డిగూడెంలో 46.6, మంచిర్యాల జిల్లాలోని హాజిపూర్‌లో 46.5, కరీంనగర్ జిల్లాలోని వీణవంకలో 46.5, మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రంలో 46.4, నారాయణపేట జిల్లా ఉట్కూరులో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భానుడు తన ప్రతాపం చూపించాడు. సూర్యాపేట జిల్లా మునగాలలో అత్యధికంగా 46.7 డిగ్రీలు, నల్లగొండ జిల్లా కామారెడ్డిగూడెంలో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మరో 29 ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైన ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సూర్యాపేట జిల్లాలో 17 ప్రాంతాల్లో, యాదాద్రి జిల్లాలో 6 ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

## నాటి యూపీఏ దారిలో.
# నేటి దీదీ ప్రభుత్వం

పార్టీ నేతలు మాత్రం.. కేంద్రం దర్యాప్తు సంస్థ అధికారులపై ఆరోపణలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు ఈ సందర్భంగా మోదీ విజ్ఞప్తి చేశారు.

అయితే ఇండియా కుటమిలోని పార్టీల్లోని నేతలకు దూర దృష్టి లేదని విమర్శించారు. మూడు దశాబ్దాల్లో గత ప్రభుత్వాలు కొత్త విద్య విధానాన్నే ప్రవేశ పెట్టలేదని చెప్పారు. కానీ తమ 10 ఏళ్ల పాలనలో దేశంలో అధునిక విద్యా విధానాన్ని ప్రవేశపెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. శుక్రవారం బిర్భం జిల్లాలోని అమోద్ పూర్‌లో బీజేపీ లోక్‌సభ అభ్యర్థులు దేబంత్ భట్టాచార్య, ప్రియా షాకు మద్దతుగా మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు

## ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా
# రాకేష్ రెడ్డి

విద్యావంతులలో మంచి పట్టున్న రాకేష్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు, ఫాలోయింగ్ ఉండటంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారు.

రాకేశ్ రెడ్డి సొంతూరు.. హన్మకొండ జిల్లాలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి.. బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్‌మెంట్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారు. సిటీ బ్యాంక్ మేనేజర్‌గా, జేపీ మోర్గాన్, ఫేస్‌బుక్ లాంటి పలు అంతర్జాతీయ కార్పోరేట్ కంపెనీల్లో బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి ప్రవేశించారు.

## గ్రూప్-3 నోటిఫికేషన్‌లో మహిళా
# సమాంతర రిజర్వేషన్లు

హైదరాబాద్ : రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 1388 గ్రూప్-3 ఉద్యోగాల భర్తీ కోసం డిసెంబర్ 30, 2022లో విడుదల చేసిన నోటిఫికేషన్‌లో 33.33 శాతం మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు శుక్రవారం టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. అందుకు సంబంధించిన కొత్త బ్రేకప్ వివరాలను టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-03(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండలం లో ఉమ్మడి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ కోరుతూ ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో... కాంగ్రెస్ నాయకులు దీటీ నర్సింలు , మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి , అగుళ్ల రాజేశం ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రం లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు...ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను పార్లమెంటు సభ్యులుగా గెలిపించి కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు గడప గడప కు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్ల ను ఓట్లు అభ్యర్థించారుఈ కార్యక్రమంలో బండీ శ్రీకాంత్ , తలారి నర్సింలు, ముక్క నర్సింలు, మచ్చ కొండయ్య, పల్లాటి రాజం, మల్యాల దేవయ్య, నల్ల శంకర్, నల్ల వెంకటి, నల్ల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు

# నాన్న గెలుపే లక్ష్యంగా..తనయుల ప్రచారం..

ప్రచారంలో దూసుకుపోతున్న ఎంపీ నామ కుమారులు...
మనవడా.. నీవు నామా బాబువా...ప్రచారంలో
ఓ అవ్వ ఆప్యాయంగా పలకరింపు...
మా నాన్నగారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో పార్లమెంట్ కు పంపండి...
స్థానికేతరులను, ఇతర పార్టీల వారిని మాటలను నమ్మకండి...
కేంద్రం నుంచి నిధులు రప్పించి అభివృద్ధి పరచడంలో మా నాన్నగారిది ప్రత్యేక స్థానం..
ఖమ్మం 55వ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థి నామా తనయులు పృథ్వీతేజ, భవ్యతేజ, సాయిరాంల విస్తృత ప్రచారం...





**ఖమ్మం/తల్లాడ మే 3 (అక్షరంన్యూస్)**
బిఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ... నామా నాగేశ్వరరావు తనయులు పృద్వీ తేజ, భవ్యతేజ, సాయిరా%శీ%లు శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు.. ప్రచారంలో భాగంగా ఓటర్లు నామ నాగేశ్వరరావు తనయులను ఇక్కడి ఓటర్లు స్వయంగా చూసి..బాబు.. నీవు.. నామ బాబువా... అని ఆప్యాయంగా పలకరించి మీ నాన్న మాకు బాగా పరిచయమని కుటుంబ సభ్యులవలె ఆదరిస్తూ.. మాఓటు నామ కారు గుర్తుకే వేస్తాం..మీరు నిశ్చింతగా ఉండండి..అని ప్రతిచోట ఓటర్లు ఎంపి అభ్యర్థి నామ తనయులకు ఆప్యాయంగా బదిలిస్తుంటే నామా గెలుపు నల్లేరుపై నడకేనని అక్కడి ప్రజలు పేర్కొ%శీ%టున్నారు....ఎంపి అభ్యర్థి బరిలో నిలిచిన ఇతర పార్టీల నాయకులు స్థానికులు కాదని.. మా నాన్న స్థానికులు అని..మా నాన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో పార్లమెంటుకు పంపాలని వారు ఓటర్లను కోరారు.. ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ గడప గడపకు వెళ్లి నామ విజయాన్ని కాంక్షిస్తూ.. విస్తృత ప్రచారం నిర్వహించారు..ఈసందర్భంగా ప్రతి చోట ఓటర్లు నామా నాగేశ్వరరావు తనయుల ప్రచారం మరియు వారి ఆప్యాయతానురాగాలను చూసి.. ఓటర్లు విశేష స్పందన కనబరిచారు..ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మోతారపు సుధాకర్, మధు రమేష్, ప్రసాద్ లు తో పాటుగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రఘురాం రెడ్డిని ఆదరించి.. కాంగ్రెస్ కే జై కొడదాం..

**సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి**
**అందరికీ లబ్ధి కలిగేలా పథకాల అమలు... పొంగులేటి ప్రసాద్ రెడ్డి**
**పెనుబల్లిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రోడ్ షోకు విశేష స్పందన ..**



**ఖమ్మం/తల్లాడ మే 3 (అక్షరంన్యూస్)**
పెనుబల్లి: ప్రజాసేవ కోసం లోక్ సభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలోని వీ ఎం బంజర రింగ్ సెంటర్ లో అభ్యర్థి రఘురాం రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు విశేషంగా తరలివచ్చి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి మాట్లాడుతూ.. బీ ఆర్ ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. మాటలతో వాళ్లు ఇంతకాలం మోసం చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పోటీ చేసిన తనను ఇక్కడి ప్రజలు ఆదరించి, అక్కున చేర్చుకున్నారని.. అలాగే రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జాతీయస్థాయిలో మన గళం వినిపించేలా అన్న నిలబడతారని అభయమిచ్చారు.



**ఆదర్శంగా మన పథకాల అమలు: పొంగులేటి ప్రసాద్ రెడ్డి...**
అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం.. అన్నింటినీ అమలు చేసే చర్యలు చేపట్టిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు అమలవుతున్నాయని తెలిపారు.గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజా సంక్షేమ పాలన అందుతో%శీ%దని వివరించారు.

**నిరంతరం ప్రజలతోనే ఉంటా: రఘురాం రెడ్డి**
తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఎంపీగా నిరంతరం ప్రజలతోనే ఉండి సేవలు అందిస్తానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మత తత్వ బీజేపీని, ప్రజలను మరచిన బీర్ఆర్ఎస్ ను నమ్మొద్దని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మట్టా దయానంద్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి మహిళలు జలాభిషేకం





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 3 :**
దుర్గమాత పండుగ సందర్బంగా శుక్రవారం మొదటి రోజులో భాగంగా రఘునాథపల్లి గ్రామానికి చెందిన మహిళలు ఉదయం నుండి మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్క ఇంటి నుండి బిందెలలో నీళ్లు తీసుకొని వచ్చి బొడ్రాయికి జాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం బొడ్రాయి వద్ద మహిళలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.నేడు రెండవ రోజు సందర్బంగా శనివారం రోజున ఎల్లమ్మ, ముత్యాలమ్మ పోచమ్మ మైసమ్మ దుర్గమ్మ కు బోనాల పండుగను నిర్వహించడం జరుగుతుందని దుర్గామాత ఆలయ కమిటీ నిర్వాహకులు తెలపడం జరిగింది. దుర్గామాత ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పలు ఆలయాల చలువ పందిళ్ళు వేసి, విద్యుత్ దీప కాంతులతో ఆలయాలను అలంకరించడం జరుగుతుంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు.

## రఘు రాం రెడ్డికే మా మద్దతు..

**ప్రకటించిన గ్రామీణ వైద్యులు, దైవ సేవకులు**
**కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థి రఘురాం రెడ్డి, జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ మే 3 (అక్షరంన్యూస్)**
విద్వేషాలు, విషపూరిత కుట్రలను నిలువరించేందుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం బాధ్యులు తెలిపారు. మతతత్వ కల్లోలాలను నిలువరించేందుకు లౌకికవాద కాంగ్రెస్ కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. గ్రామాల్లో, తమ ప్రాంతాల్లో పర్యటించి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ తీసుకొస్తామని అన్నారు.ఈ సందర్భంగా మద్దతు ప్రకటించిన వారందరికీ.. రఘురా%శీ%రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, చావా శివ రామకృష్ణ, ఎండీ. ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## కావ్య గెలుపు కోసం నాయకుల విస్తృత ప్రచారం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )**
మే 3 వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం మండల కేంద్రంతో పాటు మండలం లోని పొట్టి గుబ్బడి, ఆంధ్ర తండాలో ని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పాలన అందించే కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికలలో పట్టం కట్టాల్సిన అవశ్యకత గురించి వివరిస్తూ కడియం కావ్యను అత్యదిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, మారజోడు రాంబాబు, గడ్డమీది కిరణ్, దేవేందర్ రెడ్డి, కొమురెల్లి, కొంకిస బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం మేయర్ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక...

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చిన మంత్రి తుమ్మల ...**





**ఖమ్మం/ తల్లాడ మే 3 (అక్షరంన్యూస్)**
శుక్రవారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ,11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్,13 డివిజన్ కొత్తపల్లి నీరజ ల కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూవాళ్ళ దుర్గ ప్రసాద్ నగర అధ్యక్షులు జావేద్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,సాదు రమేష్ రెడ్డి, పాలేపు వెంకటరమణ, కార్పొరేటర్లు,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆదరించండి..అధిక మెజారిటీ అందించండి...



**ఖమ్మం/తల్లాడ మే 3 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: ప్రజలకు సేవ చేయాలని ఈ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేశానని, అంతా ఆదరించాలని సీపీఐ, సీపీఎం బలపర్చిన ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురా%శీ% రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం విన్ ఫీల్డ్ స్కూల్ సమీపంలో వైశ్యుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. అంతా క్షేత్ర స్థాయిలో పర్యటించి..భారీ మెజారిటీ అందించాలని కోరారు. అనంతరం వారితో కలిసి..అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ కుమారీ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్, గుర్రం తిరుమల రావు, చావా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం : కౌన్సిలర్ జీ.శివారెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 03/ అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ జీ.శివారెడ్డి అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ కోకపేట్ 5 వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు దాదాపు ఖరారైందన్నారు. ఎన్నిక మాత్రమే మిగిలిందని వివరించారు.



## మే 4న చలోఇందిరా పార్క్

**ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలి**

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మే 3(అక్షరం న్యూస్) కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మాదిగలకు ప్రస్తుత ఎన్నికల్లో మాదిగలకు ఎంపీ రిజర్వేషన్ సీట్లు ఇవ్వకుండా దగా చేసినందుకు నిరసనగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ చౌక్ లో మాదిగల దీక్ష మహా ధర్నా గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ మోత్కుపల్లి నర్సింలు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షకు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలందరూ గ్రామ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంఎస్పీ నాయకులు గంభీరావుపేట మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్.మంగల్ చంద్రమౌళి.రాజు మాదిగ. శ్రీనివాస్ మదిగ.దేవరాజు మాదిగ.సంజు మాదిగ.తదితరులు పాల్గొన్నారు



# 6గ్యారంటీల్లో ఒకటే అమలు చేసి 5 అమలు చేశామని అబద్ధం చెబుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి.





**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి /మే3 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఒక్కటి మాత్రమే అమలు చేసి ఐదు గ్యారంటీలు అమలు చేసినామని అబద్ధం చెపుతున్నారని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి, గౌరెడ్డి పల్లి గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్టు అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు హామీల అమలు గురించి దేవుడిపై ఒట్టు పెట్టి మరొకసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల కొండెక్కాయి. మంచినీళ్లు వస్తలేవు,పింఛన్లు వస్తలేవు. కేసీఆర్ పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలన్నీ తీసేస్తున్నారని అన్నారు దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేయిస్తాం అని అన్నారు. కాంగ్రెస్ ను నిలదీయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు నొక్కాలి. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని ఒకటో నంబరు బటన్ నొక్కాలి ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఆయన వెంట ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

## ట్రాఫిక్ డైవర్షన్‌ను ప్రలందరూ గమనించి పోలీసు వారికి సహకరించాలి డిఎస్పీ : అబ్దుల్ రెహమాన్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.03 /అక్షరం**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగు బహిరంగసభ నేపథ్యంలో సమయానుసారం పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్ చేయడమైనది కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ పేర్కొన్నారు. పాల్వంచ వైపు నుండి కొత్తగూడెం మీదుగా విజయవాడ వైపుగా వెళ్ళు వాహనాలు ఓల్డ్ డిపో రోడ్డు నుండి భజన మందిర్ రోడ్డు మీదుగా సింగరేణి హెడ్ ఆఫీస్ నుండి రామవరం వైపుగా మళ్ళింపు..... భద్రాచలం, పాల్వంచ నుండి ఖమ్మం వెళ్ళు వాహనాలు ఇల్లందు క్రాస్ రోడ్డు నుండి టేకులపల్లి, ఇల్లందు మీదుగా ఖమ్మం వైపు మళ్ళింపు.....ఖమ్మం నుండి కొత్తగూడెం మీదుగా పాల్వంచ వైపు వెళ్ళు వాహనాలు విద్యానగర్ బైపాస్ రోడ్డు నుండి సింగరేణి హెడ్ ఆఫీస్,మెయిన్ హాస్పిటల్, భజన మందిర్ రోడ్డు, ఓల్డ్ డిపో రోడ్డు నుండి మొర్రేడు వాగు బ్రిడ్జ్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్డు నుండి పాల్వంచ వైపు మళ్ళింపు....
విజయవాడ వైపు నుండి వచ్చు వాహనాలు సింగరేణి హెడ్ ఆఫీస్, భజనమందిర్ రోడ్డు మీదుగా ఓల్డ్ డిపో రోడ్డు నుండి మొర్రేడు వాగు బ్రిడ్జ్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్డు నకు మళ్లించడం జరుగుతుందని ,సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా కొత్తగూడెం పట్టణ మరియు ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న ట్రాఫిక్ డైవర్షన్ ను ప్రలందరూ గమనించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

# ఎంపీటీసీ,మాజీ వైస్ ఎంపీపీ బిజెపిలో చేరిక



**కోహెడ/సిద్దిపేట,మే 04(అక్షరం న్యూస్)**

కోహెడ మండలం చెంచెల్ చెర్వుపల్లి ఎంపీటీసీ తూటి సుజాత బాపురెడ్డి మరియు నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ మాజీ వైస్ ఎంపీపీ కనుగారి నాగలక్ష్మి రాజేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆధ్వర్యంలో బిజెపిలో చేరగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరినవారు హరి మధు, దానబోయిన యాదయ్య, వెంకటయ్య, అంతుగారి సాయిరెడ్డి, గికురు సతీష్, లింగంపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, మద్దెల సంపత్, వేముగంటి సురేష్, పున్నం తిరుపతి, తిప్పారవేని నరేష్, మైలరావు రాములు, రేవోజు రామాచారి, బింరెడ్డి అనిల్ రెడ్డి, పొన్నాల రవి, మహిళలు జి. పద్మ, ఎం. లింగవ్వ, అంజవ్వ, లింగంపల్లి సరవ్వ, బి. పద్మ, ఐలవేని తార, లక్ష్మీ, సమ్మవ్వ, మామిడి కవిత, అమ్మాపురం లాస్య, గౌరవేని శోభ, డి. రాజవ్వ, యూ. రాజేశ్వరి, జి. మాధవి, రేవోజు లక్ష్మీ, పోతు సుజాత, పిడిశెట్టి రజిత, మనెవ్వ, రాజేశ్వరి చేరారు.ఈ కార్యక్రమంలో ,ఏనుగుల సందీప్, తో పాటుగా మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, పిల్లి నర్సయ్య గౌడ్,మ్యాకాల సురేందర్ రెడ్డి, గాజుల వేంకటేశ్వర్లు, నాగు అజయ్, పిడిశెట్టి తిరుపతి, అందవేని రాములు, మౌటం రాజు, గుర్రం వెంకటరెడ్డి, పిడిశెట్టి సంపత్, దండబోయిన రాజయ్య, తదితరులున్నారు.

# పెరిగిన పార్టీల ప్రచార వే'ఢీ'

## ఎలక్షన్ వార్ - ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీల దూకుడు. అన్ని పార్టీలు ప్రచారంలో ఆరాటం, ఆర్భాటం , పోరాటం






**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-03(అక్షరం న్యూస్)**

అన్ని పార్టీలు ప్రచారంలో ఆరాటం, ఆర్భాటం , పోరాటం ప్రదర్శిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల ప్రచారం జోరందుకుంది. పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. తమని గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని హామీలు గుప్పిస్తున్నారు.ఇంటింటి ప్రచారాలతో ఓట్ల వేట కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఓటర్లను . ఓవైపు సభలు, సన్నాహక సమావేశాలు, రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు,మార్నింగ్ వాక్ లో ప్రచారం. మరోవైపు జాతీయ నేతల పర్యటనలతో ఎన్నికల సందడి నెలకొంది.సాధారణ ప్రజలు, మహిళలే లక్ష్యంగా.అన్ని పార్టీలలో అసంతృప్తులను కలుపుకొని పోవడంతోపాటు అనుబంధ, యువజన సంఘాల నాయకులను ప్రచారంలో భాగస్వాముల్ని చేస్తున్నారు. దీంతో ప్రచారంలో ఎక్కడ చూసినా నాయకులు అనుబంధ యువత హవా కనిపిస్తోంది. వీరు ఇంటింటి ప్రచారంతోపాటు సోషల్ మీడియా ద్వారా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. భగభగలను సైతం తట్టుకొని భవిష్యత్తు మీద ఆశలతో శ్రమిస్తున్నారు.ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఎదుటి పార్టీ విధానాలను ఎండగట్టడంతోపాటు కరపత్రాలతో గడపగడపకు తిరుగుతున్నారు.. ఆయా పార్టీల అభ్యర్థుల నాయకులు. కార్యకర్తలు ఎండలను సైతం లెక్కచేయకుండా గ్రా మా లు, పట్టణాల్లో ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.ఎన్నికలు
తొమ్మిది రోజులే ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. మాటల తూటాలు పేల్చుతూ.. ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.బీజేపీ క్రమశిక్షణ పట్టాలెక్కినట్లు కనిపిస్తోంది. కాషాయ పార్టీ నేతలు,కార్యకర్తలు దాదాపుగా లోక్ సభ ఎన్నికల ప్రచార బరిలో ఉన్నారు.ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ గెలుపే లక్ష్యంగా బీజేపీ నేతలు పనిచేసుకుంటున్నారు. పార్టీలో ప్రతిష్ట పెంచుకోవాలంటే గెలిచితీరాలని,ధర్మ పరిరక్షణ కోసం మోదీని మరోసారి ప్రధాని చేయాలని కోరుతున్నారు.
తెలంగాణ కాషాయ పార్టీ నేతలు గట్టిపట్టుదలతో ఉన్నారు. గతంలోని ఆధిపత్య పోరు పక్కన పెట్టి తమ పని తాము చేసుకుంటు పోతున్నారు.మరో వైపు బీ ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ప్రజల హక్కులను కాపాడేలా పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక ఉండేలా బీఆర్ఎస్?ను గెలిపించాలని కోరుతున్నారు.
ఓ వైపు మండుతున్న ఎండలు.. మరోవైపు కార్యకర్తల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుంది
ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారి అధికారం చేపట్టిన కాంగ్రెస్, లోక్‌సభ ఎన్నికల్లో సత్తాచాటేందుకు సర్వశక్తులూ ఒడ్డుతోంది. ముఖ్యమంత్రి, మంత్రులు, ముఖ్యనేతలు, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారాలు చేస్తున్నారు కేంద్రంలో ఉన్న బిజెపి నేతలు ఏం చేయలేదని కాంగ్రెస్ విమర్శిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా పార్లమెంటరీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మరోవైపు సోషల్ మీడియా, అనుబంధ సంఘాలు తమ పార్టీకి మద్దతు తెలిపాలని సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు ఉదయం, సాయంత్రం వేళల్లో గడపగడప గ్రామాల్లో,వార్డు లలో తిరుగుతూ కలిసి ఓటు ను అభ్యర్థిస్తున్నారు..ఉమ్మడి కరీంనగర్ లో ద్విముఖ పోటీ ఉంటుంది అనుకున్న క్రమంలో త్రిముఖ పోటీ ఉంటుంది అని సర్వే లు చెప్తుండడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సందడి నెలకొంది

# కోహెడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం












**కోహెడ/సిద్దిపేట,మే 04(అక్షరం న్యూస్)**

కోహెడ మండల కేంద్రంలోని పోచమ్మ వాడలో గ్రామ శాఖ అధ్యక్షులు బండ వెంకటస్వామి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో ముఖ్యఅతిథిగా కోహెడ సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు గారు ఇంటింటా తిరుగుతూ కరీంనగర్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి, లింగారెడ్డి మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, ఉప సర్పంచ్ యాద అశోక్, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, యువత అధ్యక్షులు జాలిగం శంకర్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ రావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ ముంజ సంపత్, బైరినేని సుకుమార్ రావు, ఉల్లెంగల లింగ చారి, తిప్పారపు శ్రీనివాస్, గోవిందు సురేష్, బసవరాజు రాకేష్, గడ్డం మహేష్, దాన బోయిన కిష్ట స్వామి, రేవోజు శరత్, ఆరే జగదీష్, వేల్పుల జాన్, తలారి నరసయ్య, వేల్పుల నారాయణ, బందెల నరసయ్య, బసవరాజు రాజశేఖర్, గడ్డం రాజేష్, గట్టు నాగరాజు, బందెల రాజమౌళి, పొన్నాల అజయ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## ఉమ్మడి ఎన్నికల కో ఇంచార్జి కనమేని చక్ర ధర్ రెడ్డి





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-03(ఆక్షరం న్యూస్)**

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలను సాధించి, అధికారంలోకి రాబోతుందని కరీంనగర్ ఉమ్మడి ఎన్నికల కో ఇంచార్జి కనమేని చక్ర ధర్ రెడ్డి అన్నారు.శుక్రవారం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం ను ప్రారంభించారు .. గ్రామంలో ని ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు.హస్తము గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ, హామీలను నెరవేరుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షల ఆరోగ్య బీమాను అమలుచేసిందన్నారు.ఎన్నికల అనంతరం అర్హులం దరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయను న్నట్లు తెలిపారు. ఆగస్టు 15న రెండు లక్షల రూపా యల రుణమాఫీని అమలు చేస్తుంది అని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంది అని చెప్పారు. ఎన్నికల ఇంచార్జి గా నియామకం కావడంతో గూడూరు గ్రామంలో ని నాయకులు,కార్యకర్తలు చక్ర ధర్ రెడ్డి ని శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాం

# వినోద్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

## బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-03(అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఎంపీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు దూసుకెళు న్నారు.ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్తి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎద్దండి నర్సింహారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారుకాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల హామీలు చెప్పి ప్రభుత్వంలోకి వచ్చిందని ఇప్పుడు వాటి గురించి మర్చిపోయారని అన్నారు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అంటే నమ్మి ఓటేస్తే కనీసం రైతు బంధు నగదు కూడా ఇవ్వలేదని, ఎకరాకు రూ.15వేలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్, మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం, నిరుద్యోగులకు రూ.4వేల భృతి ఇస్తామని చెప్పి ఇప్పటికీ నెరవేర్చలేదని విమర్శించారు.కరీంనగర్ ఉమ్మడి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బోయిని పల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు ఈ ప్రచారంలో బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డి ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య



కరీంనగర్, తిమ్మాపూర్ మే 03 (అక్షరం న్యూస్) తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి కళాశాలలో డి ఫార్మసీ చదువుతున్న మాస శివప్రియ (20) అనే విద్యార్థిని శుక్రవారం ఉదయం హాస్టల్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.....మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన మాస శివప్రియ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల లక్ష్మీత హాస్టల్లో ఉంటూ వాగేశ్వరి కళాశాలలో డి ఫార్మసీ చదువుకుంటుంది. పరీక్షలు అంటేనే భయపడే శివప్రియ రెండు రోజుల్లో పరీక్షలు ఉండడంతో ఫెయిల్ అవుతానేమో అని భయపడి శుక్రవారం ఉదయం హాస్టల్ మూడో అంతస్తు నుండి క్రిందకి దూకడంతో శివప్రియ తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎల్ఎండి పోలీసులు సంఘటన స్థానానికి చేరుకొని స్థానికుల సహాయంతో శివ ప్రియను కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ శివప్రియ శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి తల్లి మాస లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండి ఎస్సై చేరాలు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మాలోత్ కవిత గెలుపుకు కృషి చేయాలి

- మాలోత్ కవిత గెలుపు ద్వారానే అభివృద్ధి కొనసాగుతుంది
- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- భద్రాచలం మండలం బూత్ కమిటీ ఇన్చార్జిల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 3/ అక్షరం న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ ఇన్చార్జిల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కవిత గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షంగా ఉందని తెలంగాణ హక్కులు తెలంగాణ అస్తిత్వం కాపాడాలంటే పార్లమెంట్లో బిఆర్ఎస్ ఎంపీలు ఉండాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారం కొచ్చి చేతులు ఎత్తేసారని ఆరోపించారు..మహబూబాద్ పార్లమెంటు అభివృద్ధి జరగాలంటే మాలోత్ కవిత ను గెలిపించాలని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ. మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆకోజు సునీల్ కుమార్. పడిసిరి శ్రీనివాస్. ఉడతా రమేష్. రేపాక పూర్ణచంద్రరావు కోలా రాజు కాపుల సూరిబాబు నియోజవర్గ మహిళా నాయకులు వీరబోయిన వెంకట నరసమ్మ సీతా మహాలక్ష్మి మరియు మండల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అంటేనే బిల్లా రంగాల పార్టీ

- రిజర్వేషన్ల రద్దు వ్యవహారం పట్టని బిఆర్ఎస్
- సిరిసిల్ల సభలో సిఎం రేవంత్ విమర్శలు

సిరిసిల్ల,మే3 అక్షరం న్యూస్

:బీజేపీ రాజ్యాంగం మారుస్తామంటే బీఆర్ఎస్ ఎందుకు స్పందిస్తలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పై విమర్శలు చేశారు . బీఆర్ఎస్ అంటేనే బిల్లారంగాల సమితి..హరీశ్, కేటీఆర్ లు బిల్లారంగాలని విమర్శించారు. ఖార్ఖానాకు పోయిన కారును తూకానికి అమ్మాల్సిందేనని కామెంట్ చేశారు. అందుకే కేసీఆర్ బస్సు యాత్ర చేస్తుండని విమర్శించారు. సిరిసిల్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభలో సీఎం రేవంత్ రడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రధాని అయ్యాక గుజరాత్ తప్ప ఏనాడు తెలంగాణను పట్టించుకోలేదని అన్నారు. పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలని బీజేపీ ఆలోచన చేయలేదని చెప్పారు.

బండి సంజయ్, వినోద్ రావులు తెలంగాణకు ఏమి తేలేదు, ఏమి చెయ్యలేదని తెలిపారు. డిసెంబర్ లో జరిగినవి సెమ్గీ÷నైల్స్..బీఆర్ఎస్ ను బొంద పెట్టినమని రేపు జరగబోయ్యే్గ÷నైల్స్ లో మోదీ, అమిత్ షాలను ఓడించాలని సూచించారు. మోదీ తెలంగాణకు రావాల్సిన హక్కులపై నిర్లక్ష్యం వహించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం చేసిన మోదీకి తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదన్నారు. రాజ్యాంగం మార్చేందుకు రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తుంటే ట్విట్టర్ టిల్లు ఎందుకు ప్రశ్నించట్లేదని్గ÷ర్ అయ్యారు. రాజ్యాంగాన్ని మార్చాలని 2020లోనే మోదీ, కేసీఆర్ ఇద్దరు ఎ÷-లాన్ చేసుకున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దుచేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్లకు పట్టిన చీడను వదిలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మోదీ కేడీ కలిసి సర్కార్ పైన కుట్రలు చేస్తున్నారని పదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అన్నారు. నల్లమల్ల అడవి నుంచి వచ్చామని అంత ఆశామాశిగా పోమని అన్నారు. కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్ ను గెలిపించండని కోరారు.

# సమ్మర్ క్యాంపులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవర్చుకోవాలి
- ప్రతి రోజు పిల్లలు గంట సేపు ఆడుకోవాలి
- అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి
- అంగన్వాడీ కేంద్రంలో బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- పెద్దపల్లి రాఘవపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని సమ్మర్ క్యాంప్ ను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, ప్రతినిధి మే -03 అక్షరం న్యూస్

సమ్మర్ క్యాంపును విద్యార్థులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని, ప్రతి రోజు క్యాంపుకు హాజరై కొత్త విషయాలను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ వివరాలు వాలంటీర్లను అడిగి తెలుసు కున్నారు. అనంతరం అక్కడ ఉన్న పిల్లలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి పిల్లల ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. మనం ఏర్పాటు చేసుకున్న ఆశయాన్ని పట్టుదలతో సాధించాలని కలెక్టర్ తెలిపారు విద్యార్థులు ప్రతిరోజు వారి ఆశయాన్ని డైరీలో రాసుకోవాలని , మన ఆశయ సాధన కోసం ముందుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకొంటూ ఇంటి దగ్గర గంటసేపు చదువు కోవాలని, ప్రతిరోజు చదువుతో పాటు ఒక గంట సమయం తప్పనిసరిగా మనకు నచ్చిన క్రీడలకు కేటాయించాలని సమ్మర్ క్యాంప్ పిల్లలకు కలెక్టర్ సూచించారు.చిన్నతనం నుంచే పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మనం పెద్ద ఆశయాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇటీవల కాలంలో భారత దేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ - 3 శాటిలైట్ ను విజయవంతంగా చంద్రుడి పైకి పంపారని, పిల్లలు వీటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా , వైద్యులుగా, ఐఏఎస్, ఐపిఎస్, దేశ సేవ చేసే విధంగా గొప్ప స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెలవుల అనంతరం పున: ప్రారంభించే ముందే అవసరమైన వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనుల కోసం సకాలంలో నిధులు విడుదల చేస్తామని, అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించి ప్రణాళిక ప్రకారం సకాలంలో పాఠశాలలోని బిల్డింగ్ పెయింటింగ్ పనులు, టాయిలెట్స్ పనులు, ఎలక్ట్రికల్ మైనర్ పనులు, డ్రింకింగ్ వాటర్ సదుపాయాలను పూర్తి చేయాలని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ గ్రామ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, పిల్లలు, పిల్ల తల్లుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు, వీరికి ప్రతిరోజు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. తక్కువ బరువున్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రం భవనానికి కూలింగ్ రేకులను, ఎలక్ట్రికల్ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని తెలిపారు. గ్రామంలోని మౌళిక వసతులైన త్రాగునీరు, పీ.హెచ్. సెంటర్ నందు డాక్టర్ పని వేళలను, పారిశుద్ధ పనులను వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం దృష్ట్యా గ్రామస్తులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి రోజు గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులతో అన్ని గ్రామాల మౌళక వసతుల వివరాలు అడిగి తెలుసుకుంటున్నామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమను గాని, గ్రామ పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పాఠశాల అకాడమీ అధికారి డాక్టర్ పి.ఎమ్. షేక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,సమ్మర్ క్యాం వాలంటీర్లు సుచరిత, వైష్ణవి, రుచిత, సమ్మర్ క్యాంప్ టీమ్ అస్ర ,ఇతర సభ్యులు, అంగన్వాడీ టీచర్ సిహెచ్. శ్రీదేవి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన తీన్మార్ మల్లన్న

- భారీగా ర్యాలీతో వచ్చి నామినేషన్
- కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరుల హాజరు
- ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న



నల్లగొండ,మే3(అక్షరం న్యూస్

జర్నలిస్ట్, కాంగ్రెస్ యువనేత తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను, తన కుటుంబం పేరిట ఉన్న మొత్తం ఆస్తిని రాష్ట్ర ప్రభుత్వానికి బాండ్ రూపంలో రాసిచ్చి సంచలనానికి తెరలేపారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ సందర్భంగా తీన్మార్ మల్లన్న ఈ నిర్ణయం తీసుకున్నారు. తనకున్న రూ.1.50కోట్ల ఆస్తులను ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రకటించారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న చెప్పిన పని చేసి చూపించారు. తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) శుక్రవారం నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఏ రాజకీయ నాయకుడు చేయని పని చేసి చూపించారు. తాను రాజకీయాల్లోకి అడుగుపెడితే తన పేరిట, కుటుంబం పేరు మీదున్న ఆస్తులను మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చి, పాలిటిక్స్ లోకి వస్తానని గతంలో తీన్మార్ మల్లన్న ప్రకటించారు. శుక్రవారం ఎమ్మెల్సీగా నామినేషన్ వేసే సమయంలో తమ కుటుంబం మొత్తం ఆస్తులను బాండ్ పేపర్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. తనపై గతంలో ఎన్ని విమర్శలు వచ్చినా తగ్గలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఆఫీసుపై దాడులు జరిగినా వెనకడుకు వేయని తత్వం తీన్మార్ మల్లన్నది. తాను మాటల మనిషి కాదని, చేతల మనిషినని నిరూపిస్తూ.. గతంలో ఇచ్చిన మాట మేరకు తన కుటుంబం మొత్తం ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చారు. తన ఆస్తి పత్రాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని భావిస్తున్నట్లు పేర్కొన్న తీన్మార్ మల్లన్న.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టైమ్ ఇస్తే పత్రాలు సమర్పిస్తానని తెలిపారు. పారదర్శకంగా రాజకీయాలు చేయాలని భావించి తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు.

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి గతంలో జరిగిన ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న పోటీ చేశారు. కానీ తీన్మార్ మల్లన్న, మరోవైపు ప్రొఫెసర్ కోదండరామ్ ఓట్లు చీల్చారు. కానీ చివరికి అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,49,005 ఓట్లు రాగా, గెలిచిన అభ్యర్థి పల్లాకు 1,61,811 ఓట్లు పోలయ్యాయి. సొంతంగా బరిలోకి దిగినా తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్స్ భారీగానే ఓట్లు వేశారు. కానీ ఏ పార్టీ సపోర్ట్ లేకపోవడంతో కేవలం 3 శాతం ఓట్ల తేడాతో చింతపండు నవీన్ ఆ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిచెందారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ లో చేరారు. కేసీఆర్ ఓటమి కోసం

గతంలో పోరాటం చేసిన ఆయనకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఛాన్స్ ఇచ్చింది. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో తీన్మార్ మల్లన్న బరిలోకి దిగుతున్నారు.

## వాహన తనిఖీల్లో కిలో బంగారం పట్టివేత

జ్యోతి నగర్ మే 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్టిపిసి పోలీసులు వాహన తనిఖీ నిర్వహిస్తుండగా బొలెరో వాహనంలో కిలో బంగారం వెండి మొత్తం 81 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఎన్ టి పి సి ఎస్సై టి. ఉదయ్ కిరణ్ సిబ్బంది యుక్తంగా వాహన తనిఖీలు చేస్తుండగా హైదరాబాద్ వైపు నుండి మంచిర్యాలకు వైపు వెళ్తున్న బి వి సి లాజిస్టిక్స్ చెందిన ఒక మహేంద్ర బొలెరో వాహనం %ఖూ 08ఖఖ%4165 గలదానిని ఆపి చేయగా అందులో బంగారు మరియు వెండి నగలు ఉండడం తో యజమాని అయిన కొత్తకొండ నవీన్ తండ్రి పేరు కుమార్ 29 సంవత్సరాలు నివాసం బోయవాడ కరీంనగర్ ని అడగగా ఏ విధమైన ధ్రువపత్రాలు చూపించక పోవడం తో లోక్సభ ఎన్నికల దృష్ట్యా వెంటనే ఇట్టి విషయం ఎఫ్ ఎస్ టి టీం ఇన్చార్జి గారికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి 1042.37 గ్రాములబంగారు ఆభరణాలు మరియు 6,731.29 గ్రాముల వెండి ఆభరణాలు మొత్తం విలువ 81,02,691/ గల వాటిని స్వాధీన పరుచుకున్నారు

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**కంచనపల్లిలో పోలీస్ కళాజాత**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 3 : ప్రతి పౌరుడు భాధ్యతగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సీపీ ఆదేశాల మేరకు మండలంలోని కంచనపల్లిలో శుక్రవారం రాత్రి పోలీస్ కళాజాత జరిగింది. కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై చర్యలు ఈసుకుంటామన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రజలను ఇబ్బందులకు గురి చేసినా అలాంటి వారపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డయల్ 100, బాల్య వివాహాలు, గుట్కా, గంజాయి, సైబర్ క్రైమ్, టోల్ నెంబర్ తదితర అంశాలపై నాటకం ద్వారా ప్రజలకు వివరించారు కార్యక్రమంలో ఎస్సై దూదిమెట్ల నరేష్, ఏఎస్ఐ నాగమణి, హెచ్ సి విలియం, పీసీలు వెంకటేశ్వర్లు రత్నయ్య, తో పాటు గ్రామస్తులు కళాజాత బృందం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి బీకేపీ లో చేరిన తాజా మాజీ సర్పంచ్ లు, నాయకులు

- **బీజేపీ లో చేరిన దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, చిట్యాలపెల్లి సర్పంచ్ గుడిపాక సురేష్**
- **బీఆర్ఎస్ నాయకులు తోట్ల రవి, ఏలేటి తిరుపతి రెడ్డి, గొల్ల గట్టయ్య**




చొప్పదండి/ కరీంనగర్,మే03 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కి చెందిన తాజా మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరినారు.దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, చిట్యాలపెల్లి సర్పంచ్ గుడిపాక సురేష్ , ఆర్నకొండ ఎంపీటీసీ భర్త గొల్ల గట్టయ్య, పెద్ద కుర్మపల్లి సర్పంచ్ కుమారుడు బీఆర్ఎస్ నాయకుడు తోట్ల తిరుపతి, భూపాలపట్నం సర్పంచ్ భర్త బీఆర్ఎస్ నాయకుడు ఏలేటి తిరుపతి రెడ్డి లు బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీ లో చేరారు.ఈ సందర్భంగా బీజేపీ లో చేరిన నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. అలాగే భవిష్యత్ లో కూడా మండలం లో బీజేపీ పార్టీ అభివృద్ధి కి పాటు పడతాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 3 :

బడుగు బలహీన వర్గాల కోసం గత 60 సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీఅని, కుల మతాలకు అతీతంగా పరిపాలన సాగించిందని మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన రంగు అనిల్ గౌడ్ గ్రామంలో ఒంటరిగా, కాంగ్రెస్ కరపత్రాలు పట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రతి గడపగడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తూ, ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## మతోన్మాద బిజెపిని ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యం

- **మతోన్మాద బిజెపిని ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యం.**
- **కాంగ్రెస్ పార్టీకి. బేషరతుగా మద్దతు**
- **సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ**




నాగర్ కర్నూల్ మే 2 (అక్షరం న్యూస్)

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఎన్డీయే కూటమిని ఓడించడమే కమ్యూనిస్టుల ముందున్న ఏకైక లక్ష్యమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ తెలిపారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని సిపిఐ జిల్లా కార్యాలయం లక్ష్మణ చారి భవన్లో నిర్వహించిన నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ అధ్యక్ష వహించారు .ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలలో భారత దేశాన్ని ఓ ముప్పై ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లాడని కొత్తగా అభివృద్ధి చేయకపోగా అనేక పోరాటాల ద్వారా స్వాధించుకున్న అభివృద్ధి ఫలాలు ప్రభుత్వ రంగ సంస్థలు అన్నిటిని ప్రైవేటు రంగానికి అప్పనంగా అప్పజెప్పారని ఆయన విమర్శించారు .మోడీ ప్రభుత్వం మతోన్మాద ఉన్మాదాలను రెచ్చగొట్టడం మతం పేరుతో దేశప్రజల విడదీయడం లాంటి అశాస్త్రీయ చర్యలకు పూనుకొంటున్నారని ఆయన విమర్శించారు . నోట్లు రద్దుచేసి దాదాపుగా వందమందికి పైగా మృత్యువుకి కారణమయ్యారు కరోనా సమయం లో ప్రణాళిక బద్ధమైన ఆలోచన విధానం లేకుండా లాక్డౌన్ ప్రకటించి కోట్లాదిమంది పేదలు ఉన్న మన దేశంలో వాళ్ళ ఆకలి చావులకు గురికావడం గమ్య స్థలాలుకు చేరుకోవడానికి వందల వేల కిలోమీటర్లు నిరుపేదలు నడిచి మృత్యువాత పడ్డారని ఎన్ ఆర్ సి సి ఎ లాంటి పనికిమాలిన చట్టాలను తీసుకొచ్చి ఢిల్లీ నగరంలోని షైన్ బాబు నుంచి మొదలుకొని దేశంలోని ప్రతి గల్లీ వరకు అలజడి సృష్టించి మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గాడుపుకుంటున్నాలని ఆయన అన్నారు నియంతృత్వ రైతు చట్టాలను తీసుకొచ్చి దాదాపు ఒక సంవత్సరం పాటు రైతులు పోరాటం చేస్తే ఆ పోరాటంలో దాదాపుగా 400 మంది రైతుల ప్రాణాలను బలి తీసుకున్న చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు

.ఏ వ్యవస్థలు అయితే ఇవి అవినీతిమయమని మోడీ పదేపదే చెప్తారో వారి దగ్గరనే వందల వేల కోట్ల రూపాయల చందాలను తీసుకొని ఈ ప్రపంచంలోనే పెద్ద కుంభకోణానికి నాంది పలికినటువంటి వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని ఇలాంటి వ్యక్తి మరోసారి ఈ దేశ ప్రధాని అయితే ఈ దేశంలో ప్రజాస్వామ్యం లౌకికతత్వం పౌరహక్కులు ప్రజా హక్కులు ప్రజాస్వామ్యం అనేది కనపడదని ఈ దేశ ప్రజలందరూ ఏకమై దేశానికి పట్టిన చీడ బిజెపిని నరేంద్ర మోడీని గద్దదించాలని పిలుపునిచ్చారు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో బిజెపి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు ఆలోచిస్తున్నాయని అందుకే గత ఎన్నికల్లో బిఆర్ఎస్ ని ఓడించిన ప్రజలు ఈ ఎన్నికల్లో బిజెపిని కూడా గద్దె దించి తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేసి కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంటు ఎన్నికల్లో సంపూర్ణమైన మద్దతు ప్రకటించి ఇండియా కూటమి అభ్యర్థి అయినటువంటి డాక్టర్ మల్లురవి ని గెలిపించడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని రాబోయే రోజుల్లో ప్రభుత్వ పరంగా ఏ కార్యక్రమైనా కమ్యూనిస్టు లతోసంప్రదింపులు చేసి అందర్నీ కల కలుపుకొని పాలన కొనసాగిస్తామని కమ్యూనిస్టుల గౌరవానికి ఎక్కడ భంగం వాటిల్లకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా ఈ దేశం కోసం పోరాడిన పార్టీలు ఏవైనా ఉన్నాయంటే అవి కమ్యూనిస్టు. కాంగ్రెస్ పార్టీ లేనని దామోదర్ రెడ్డి తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ లాంటి నియంతృత్వ వ్యక్తి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజా హక్కులని మాయమైపోయి ప్రజలను పీడిస్తున్నటువంటి తరుణంలో మరో మారు ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఇతర ప్రజాస్వామ్య పార్టీలన్నీ కలిసి నరేంద్ర మోడీని గద్దె దించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పనిచేయడం సంతోషమని గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ఎనలేని సేవను చేసి గెలిపించారని ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఇరు పార్టీలు ఏకమై ముందుకు సాగి ఉమ్మడి కార్యాచరణతో కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాంస్కృతిక రంగం కార్పొరేషన్ చైర్మన్ శివకుమార్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగయ్య . రవీంద్ర చారి . సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు హెచ్ ఆనంద్ జి రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండీ ఫయాజ్ వార్ల వెంకటయ్య కే కేశవులు గౌడ్ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయ రాములు గద్వాల్ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు సిపిఐ రాష్ట్ర నాయకులు పి పర్వతాలు కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ కే యేసయ్య ఇ. చంద్రమౌళి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ శంకర్ కిరణ్ . ప్రేమ్ కుమార్ జిల్లా కార్యదర్శి బి శ్రీనివాస్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి ఎఐటియుసి రాష్ట్ర నాయకులు సురేష్ తుమ్మల శివుడు శంకర్ గౌడ్ కృష్ణాజీ మర్యాద వెంకటయ్య సయ్యద్ ఖాజా పాషా రవి బి శ్రీనివాసులు ప్రజానాట్యమండలి నాయకులు తుపాకుల వెంకటేష్ గోపాల్ మల్లయ్య పాల్గొన్నారు మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేటి విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

- **తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**
- **టిపిసిసి కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్,**
- **మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్రెడ్డి**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 03/ అక్షరం న్యూస్ : తెలంగాణ అభివృద్ధ చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టిపిసిసి కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్, మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్రెడ్డి అన్నారు. పద్మశాలిపురంలోని కాంగ్రెస్ నాయకులు బొల్లా వెంకటేష్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ ఎస్, బీజేపీ పార్టీలు ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అనేక హామీలు ఇచ్చి అమలు చేసిందన్నారు.

అనిన్ కుల మతాలకు అతీతంగా సమాన

నాయ్యం కలిగించే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అంటేనే నిరుపేదల పార్టీ అని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో రాహుల గాంధీ ప్రధాన మంత్రి అవ్వడం ఖాయమని తెలిపారు. గత బీఆర్ ఎస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగైందన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగు పడిందని, సామాన్యుడు సామాన్యుడిలాగే మిగిలిపోయారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శనివారం సాయంత్రం పద్మశాలిపురంలోని వివేకానంద పూలమాల వేసి భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు 4 వేల మందితో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధక్షులు చల్ల నరసింహారెడ్డి, బొర్రా జ్ఞానేశ్వర్, కస్తూరి నరేందర్, ఎండీ ఫయుమ్ ఫయుమ్ ఖురేషి, ఇంచార్జ్ రాజిరెడ్డి, పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు ధనుంజయ, అడికే అర్జున్, సరికొండ వెంకటేష్, ఎం. శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు

**పాత్రికేయులను సన్మానించిన దిశా ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 3/ అక్షరం న్యూస్ : పత్రికలకు స్వేచ్ఛ ఉంటేనే ప్రపంచం సరైన గమనంలో పయనిస్తుందని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ అన్నారు. శుక్రవారం నాడు దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలను భద్రాచలం పట్టణంలో ఘనంగా నిర్వహించి పట్టణంలోని పాత్రికేయ బృందాన్ని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూజల లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో నాలుగో స్తంభం గా ఉన్నటువంటి పత్రికల కు స్వేచ్ఛ ఎంతో అవసరమని స్వేచ్ఛాయుత వాతావరణంలో పాత్రికేయులు వాస్తవాలను ప్రపంచానికి తెలియపరస్తారని ఆకాంక్షించారు. సమాజంలో పాత్రికేయుల ప్రాధాన్యత మరువలేనిదని అన్నారు. సమాజంలో జరుగుతున్న మంచి చెడులను వెలికితీస్తూ ప్రపంచాన్ని మేలుకొలుపుతున్న పాత్రికేయులను గౌరవించాలని ఉద్దేశంతో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ల ఆదేశానుసారం పాత్రికేయులను సన్మానించి గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు స్రవంతి బూర్గంపాడు అధ్యక్షురాలు శారద కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# ఘట్‌కేసర్‌లో దారుణ ఘటన

### ఆస్తికోసం భర్తను బంధించి చిత్రహింసలు

హైదరాబాద్,మే3(అక్షరం న్యూస్)

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో దారుణం చోటుచేసుకుంది. అంబేడ్కర్ నగర్‌లో ఓ మహిళ ఆస్తి కోసం తన భర్తను గొలుసులతో కట్టేసి చిత్రహింసలు పెట్టింది. పోలీసుల కథనం ప్రకారం.. సెంట్రింగ్ గుత్తేదారు పత్తి నరసింహ, భారతమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్యపేరిట ఉన్న స్థలంలో ఇంటి నిర్మాణం చేశారు. నిర్మాణం సమయంలో అప్పులు చేశానని, తన పేరిట ఉన్న 115 గజాల ఇంటి స్థలం అమ్మేసి అప్పులు చెల్లిస్తానని చెప్పడంతో దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో.. ఏడాది క్రితం భర్త ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. అప్పటినుంచి అతని ఆచూకీ లభించలేదు. గత నెల 30న యాదాద్రి జిల్లా పడమటి సోమారంలో భర్త ఉన్నట్టు తెలుసుకున్న భార్య.. ఇద్దరు కుమారులతో కలిసి నరసింహను బలవంతంగా ఘట్‌కేసర్‌లోని ఇంటికి తీసుకొచ్చారు. గదిలో ఇనుప గొలుసులతో బంధించి తాళం వేశారు. ఇంటి స్థలం తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని భర్తను చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఆ దృశ్యాన్ని స్థానికుడు రహస్యంగా చరవాణిలో చిత్రీకరించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఇంటికి వెళ్లిన పోలీసులు.. బంధీగా ఉన్న నరసింహ ఇనుప

గొలుసులు తొలగించి ఠాణాకు తీసుకెళ్లారు. భార్య భారతమ్మ, కొడుకులు గణెళిష్, రాజులపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. పోలీసులను చూసి నరసింహ బోరున విలపించాడు. గొలుసులతో కట్టేసి మూడ్రోజులుగా చిత్రహింసలు పెట్టారని, మీరే కాపాడాలంటూ పోలీసులను వేడుకున్నాడు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

ముంబై,మే3(అక్షరం న్యూస్) కొద్ది రోజులుగా పెరుగుతున్న బంగారం ధరలు దిగి వస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం ఆందోళనకరంగానే కొనసాగుతుండటంతో యూఎస్ ఫెడ్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపు జాప్యం అయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం దేశ రాజధానిలో తులం బంగారం (24 క్యారట్లు) ధర రూ.350 తగ్గి రూ.72 వేల వద్ద ముగిసిందని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ తెలిపింది. గురువారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.72,350 పలికింది. మరోవైపు కిలో వెండి ధర రూ.83,500 వద్ద స్థిరంగా కొనసాగుతున్నది. అమెరికా ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలో కొనసాగడంతోపాటు మధ్యప్రాచ్యంలో హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ అవకాశాలు తగ్గాయి. దీంతో ఇన్వెస్టర్లు తమకు ఆల్టర్నేటివ్ పెట్టుబడి మార్గంగా బంగారాన్ని పరిగణిస్తున్నారని సౌమిల్ గాంధీ వెల్లడించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర స్వల్పంగా పెరిగి 26.50 డాలర్ల వద్ద ముగిసింది. మరోవైపు, మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో జూన్ డెలివరీ బంగారం కాంట్రాక్ట్స్ తులం ధర రూ.100 తగ్గి రూ.70,636 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా న్యూయార్కులో ఔన్స్ బంగారం ధర 0.05 శాతం తగ్గి 2308.40 డాలర్ల వద్ద స్థిర పడింది. 'ఢిల్లీ మార్కెట్లో 24 క్యారట్ల బంగారం తులం ధర గురువారంతో పోలిస్తే శుక్రవారం రూ.350 తగ్గి రూ.72,000 వద్ద కొనసాగుతున్నది' అని హెచ్డీఎఫ్సీ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ లో స్పాట్ గోల్డ్ ఔన్స్ ధర.. క్రితం సెషన్ తో పోలిస్తే ఏడు డాలర్లు తగ్గి 2,297 డాలర్ల వద్ద ముగిసింది.

## అబద్దాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

### ఎన్నికల ప్రచారంలో మాజీస్పీకర్ పోచారం

మెదక్,మే3((అక్షరం న్యూస్)

అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి గ్రామంలో నిర్వహించిన రోడ్ షోలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ..మద్యం అమ్మకాల జోరు !



హైదరాబాద్,మే3(అక్షరం న్యూస్)

ఎన్నికల వేళ మద్యం అమ్మకాలు పెరిగాయి. ఫలానా పార్టీ అన్న తేడా లేకుండా అన్ని పార్టీలు మద్యం డంపులను ఏర్పాటు చేసుకుంటున్నాయి. కార్యకర్తలు కూడా మందులేనిదే అడుగు బయటపెట్టడం లేదు. దీనికితోడు ఎండాకాలం కావడంతో బీర్లకు యమ గిరాకీ పెరిగింది. ఎన్నికల సమయం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఇకపోతే మద్యంపై అదుపు లేకుండా పోతోంది. ఇటీవల వరుసగా గంజాయి, మాదక ద్రవ్యాల పట్టివేత సంచలనంగా మారింది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని తనిఖీలు ముమ్మరం చేయడంతో డ్రగ్స్‌తో పాటు, గంజాయి పట్టుబడుతోంది. ఇకపోతే సులువుగా డబ్బు సంపాదించాలనుకున్న వారు ఈ వ్యాపారంలోకి దిగుతున్నారు. విస్తుగొలిపే విషయం ఏమంటే చదువుకున్న ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా ఇందులో పడిపోతున్నారు. తేలికగా డబ్బు సంపాదన కోసం ఈ వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. మరోవైపు మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. ఎపిలో మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయవనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడు తోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చిన ఎపి సిఎం జగన్ ఇప్పుడా ఊసే ఎత్తడం లేదు. ఎన్నికల్లో కనీసం మాటమాత్రంగా అయినా మాట్లాడడం లేదు. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు ఎన్నికల ప్రచార వేళ అమ్మకాలు పెరిగాయి. పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. ఏ పార్టీ అయినా మద్యం, ముక్క ఉండాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నకల తేదీలు దగ్గర పడుతున్న వేళ..అన్ని పార్టీల కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు. అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగుతున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. విపక్షాలు కూడా అధికార పక్షాన్ని విమర్శించడం, రాజకీయ లబ్దికోసం నానాయాగీ

చేయడం సరికాదు. ఇలాంటి డ్రామాలు కట్టిపెట్టి సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్న పిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎన్ని అనర్థాలు

జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యాచార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. అనేక అత్యాచార ఘటనల్లో నిందితులు మద్యం మత్తులో రెచ్చిపోతున్నారు. మద్యం, గంజాయి విచ్చలవిడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వాన్ని ప్రదర్శి స్తున్నారు. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించు కోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అప్పుడే సమాజంలో ప్రశాంత వాతావరణం రాగలదు.

# సామాన్యులకు ధరాఘాతం





- ధరలదాడిపై కిమ్మనని పాలకులు
- ఎన్నికల వేళ పట్టింపులేని నేతలు

న్యూఢిల్లీ,మే3(అక్షరం న్యూస్)

అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు,

పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతున్నారు. మూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. మరింత అదనంగా జిఎస్టీ వాయిస్తోంది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో ధరలపై గట్టిగా మాట్లాడడం లేదు. దీనికితోడు జిఎస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పున నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పున ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.600 వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పున తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.1150అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పునే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పున భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పున విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.800కు పైనే చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగగ్గర

స్థిరంగా ఉన్నాయి. అయితే ఈ ధరలపై పాలకులు పట్టించుకోవడం లేదు. వ్యాపారులు ఏ వస్తువు రేటు ఎందుకు పెంచుతున్నారో ఎవరికీ తెలియడం లేదు.



# దిక్కుమాలిన బ్యాన్‌లు..

# నా గొంతు నొక్కలేవ్..

## మూగబోయిన నా గొంతుకు మళ్లీ మాటలొచ్చాయి...

- కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమే...
- కేసీఆర్ బస్సు యాత్రను నివారించేందుకు కుట్ర చేస్తున్నారు...
- సింగరేణిని నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీనే...
- అప్పు చెల్లించలేక సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49% వాటా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే..
- ఆటో రిక్షా కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది...
- గోదావరిఖనిలో నిర్వహించిన బస్సు యాత్రలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- కొప్పుల ఈశ్వర్‌ను పెద్ద ఎత్తున మెజారిటీతో గెలిపించండి





ఎన్నికల కమిషన్ బస్సు యాత్రను నిషేధించిన 48 గంటల తర్వాత నా గొంతుకు మళ్లీ మాటలొచ్చాయని ఈ దిక్కుమల్ల బ్యాన్ చేయడం వల్ల నేను మాట్లాడలేకపోయానని బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలో నిర్వహించిన బస్సు యాత్రలో మొదటగా ఇల్లందు గెస్ట్ హౌస్ నుండి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ... నేను ఏం తప్పు చేశానని నా గొంతు నిషేధించారు... ఎందుకోసం నా గొంతు నొక్కేశారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డర్లు ఇవ్వడం లేదని చేనేత కార్మికులకు అన్యాయం జరుగుతుందని ప్రశ్నిస్తే ఈ విధంగా చేస్తారా అని మండిపడ్డారు. చేనేత కార్మికులు నిరోదులు అమ్ముకోవాలని అంటే కోపంలో నేను ఒక మాట అన్నానని తెలిపారు. కేసీఆర్ బస్సు యాత్రను నివారించేందుకు కాంగ్రెస్, బిజెపి నాయకులు కుట్ర కట్టారని విమర్శించారు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమే అని అన్నారు. సింగరేణి నష్టాల బాటలోకి తీసుకువచ్చి నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీనే అని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణి ఎంతో అభివృద్ధి చేసి లాభాల్లోకి తీసుకువచ్చామని పోయిన డిపెండెంట్ ఉద్యోగాలను ఎంతోమంది యువతకు అందించామని తెలిపారు. అలాగే తొలిసారిగా సింగరేణిలో మహిళలకు అవకాశం కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దే అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి అప్పు చెల్లించలేక సింగరేణిలో 49 శాతం వాటాను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీ బస్సుతో అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నష్టపోతున్న ఆటో రిక్షా కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్కడైనా పంట పొలాలు ఎండిపోయాయా అని ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లాలో సాగునీరు అందక 50,000 ఎకరాలకు పైగా పంట పొలాలు ఎండిపోయాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్గనగారంటీలో ఏ ఒక్క గ్యారెంటీ అయిన అమలు చేశారా అని ప్రశ్నించారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో తులం బంగారం 2500 రూపాయలు ఎక్కడ పోయాయని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మోడీ, రేవంత్ రెడ్డి కలిసి సింగరేణి ఊడగోడతారని విమర్శించారు. తెలంగాణకు సింగరేణి కొంగుబంగారం అని తెలంగాణలో సింగరేణిని విస్తరించాలన్నారు. బయ్యారం ఒగ్గు గనులను సింగరేణికే ఇవ్వాలని కోరానని. ఇక్కడ ఉన్న బుగ్గలు కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి బొగ్గును కొనుగోలు చేయాలని నేను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాపై ఎంత ఒత్తిడి తెచ్చిన నా ప్రాణం పోయినా ఒప్పుకోలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే గెలిపించకుంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలు సింగరేణిని నిండా ముంచుతాయని ఆరోపించారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో పంట పొలాలు ఎక్కడైనా ఎండిపోయాయ అని దీనికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఎవ్వరు లేక ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసి బస్సు యాత్రను ఆపే కుట్ర చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో మతం గురించి మాట్లాడడం తప్పు అని కేంద్ర మంత్రి అమిత్ షా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుడి ఫోటోలు పట్టుకొని మాట్లాడుతూ ఓట్లు వేస్తే అది ఎన్నికల కమిషన్కు కనిపించడం లేదా అన్నారు. ప్రధాని మోడీ మాటలు ఎన్నికల కమిషన్ కు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుడిగా ఎంతో అనుభవం కలిగిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే పార్లమెంటులో కార్మికుల సమస్యలపై గళం విప్పి కొట్లాడుతాడని పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా మాజీమంత్రి సౌమ్యుడు కొప్పుల ఈశ్వర్లు గెలిపించాలని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం రాత్రి గోదావరిఖని చౌరస్తాలో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఎంతో ముఖ్యమైందని అన్నారు. 48 గంటలు తన నోరు నొక్కేసారని ఏం మాట్లాడానని తనను నిషేధించారని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ విధి విధానాలపై దుమ్మెత్తి పోశారు. తాను ఉన్న తొమ్మిది సంవత్సరాలు ఏరోజైనా కరెంటు పోయిందా అని ప్రశ్నించారు. నిండుకుండలా ఉండే గోదావరి ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందని ఆయన అడిగారు. పంట పొలాలు నీరు సమృద్ధిగా ఉండే తమ పాలనలో ఇప్పుడు ఎండిన పొలాలు కన్నీళ్లు కనిపిస్తున్నాయని అన్నారు. సింగరేణి కార్మికులకు తాను చేసిన అనేక లాభాలను ఆయన గుర్తు చేశారు. లాభాల్లో వాటా పెంచాలని ఒక సంవత్సరం వయసు పెంచానని అన్నారు. సింగరేణి తెలంగాణ సొత్తు.. మన ఆస్తి అని అన్నారు. ఒకనాడు సింగరేణి నేను నిండా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన విమర్శించారు.

- గత ప్రభుత్వం ఇచ్చిన బిల్లులను చెల్లించడం లేదు...
- కేసీఆర్ బస్సు యాత్రను నివారించేందుకు కుట్ర కట్టారు...
- దిక్కుమాలిన బ్యాన్ ఉంది కాబట్టి 8 గంటల తర్వాత ఆలస్యంగా వచ్చాను
- రాజకీయాల్లో మతం గురించి మాట్లాడడం తప్పు...
- కేంద్ర మంత్రి అమిష్ షా దేవుడి ఫోటోలు పట్టుకొని మాట్లాడితే అది ఎన్నికల కమిషన్ కు కనిపించదు..
- ప్రధాని మోడీ మాట్లాడిన ఎలక్షన్ కమిషన్ కు కనిపించదు.. అని విమర్శించారు
- చేనేత కార్మికులకు అన్యాయం జరుగుతుందని మాట్లాడితే ఈ విధంగా చేశారు... అని ఆవేదన వ్యక్తం చేశారు
- పెద్దపల్లి జిల్లాలో 50వేల ఎకరాలకు పైగా పంట పొలాలు ఎండిపోయాయి అన్నారు
- ఎవరు దీనికి కారణం.. గత 10 సంవత్సరాలలో పొలాలు ఎండిపోయాయ...
- కాంగ్రెస్ 6 గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ అయిన అమలైందా... అని ఆయన ప్రశ్నించారు
- ఆటో రిక్షా కార్మికులు బరితెగించండి.. మీ పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది అన్నారు
- తులం బంగారం తుస్సుమన్నదా... అని ఎద్దేవా చేశారు



- అప్పు చెల్లించలేక కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఇచ్చింది కాంగ్రెస్ అని అన్నారు
- సిపిఐ సిపిఎం నాయకులు సమాధానం చెప్పాలి..
- పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఉన్న సింగరేణిని మోడీ, రేవంత్ రెడ్డి గొడవపడతారు
- బయ్యారం ఉక్కు గనులు సింగరేణి ఇవ్వాలని కోరిన ఏ నాడు బిజెపి గవర్నమెంట్ పట్టించుకోలేదని అన్నారు.
- బీఆర్ఎస్ ను గెలిపించండి.. లేదంటే సింగరేణి మునిగిపోతుంది... అని అన్నారు ఈ రోడ్ షోలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే పోరుకంటి చందర్ పుట్ట మధు బాల్క సుమన్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు పోలీస్ హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ పోలేటి దామోదర్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మిర్యాల రాజిరెడ్డి మాదాసు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట బస్సు యాత్రలో మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, పుట్ట మధు, కోరుకంటి చందర్ తో పాటు తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

■ పెద్దపల్లి/రామగుండం/ అక్షరం న్యూస్

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన గుగులోతు శ్రీనునాయక్..

**- బాధావత్ సైదులునాయక్ ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాందాసు నాయక్..**



**ఖమ్మం/ వైరా మే 3 (అక్షరంన్యూస్):** కొనిజర్ల మండలంలోని ఉప్పల్ చెలక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోతు శ్రీను నాయక్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నేత బాదావత్ సైదులు నాయక్ ఆధ్వర్యంలో వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ చేతుల మీదుగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండగా ఉండానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగు లోతు నరసింహారావు, గుగులోతు నాగేశ్వరావు, జర్పుల రమేష్, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానం చేయడంలో ఎంతో ఆనందాన్ని సంతృప్తిని ఇస్తుంది



**పెద్దపల్లి టౌన్ మే 03 అక్షరం న్యూస్:** అన్నదానం చేయడంలో ఎంతో ఆనందాన్ని సంతృప్తి కలుగుతుందని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు ఈసందర్భంగా పట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా రోగులకు సహాయకులకు 80 మందికి భోజనం పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి దాతగా హరికృష్ణ మెడికల్ మరియు హరనాథ్ ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు ముత్యం అంజలి ప్రవీణ్ దంపతుల వారి సహాయ సహకారములతో దోమకొండ సంధ్యారాణి శ్రీనివాస్ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ మీల్స్ ఆన్ వీల్స్ కన్వీనర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాసే పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి గెలుపు కొరకు విస్తృత ప్రచారం

**- మండల పార్టీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్**



**వరంగల్ జిల్లా/ఖానాపూరం/మే 3అక్షరం న్యూస్:** మండలం లోని వివిధ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అజ్మీర్ సీతారాం నాయక్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ గత 10 రోజులుగా మండలంలో భాజపా కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్నారని, ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలియజేశారు. ఈ సారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని, మేము కూడా మోడీ కె ఓటు వేస్తామని ప్రజలు చెప్తున్నారని తెలియజేసారు. ఈ పది సంవత్సరాల కాలంలో దేశం లో జరిగిన అభివృద్ధి ని చూసి భారతీయ జనతా పార్టీ మహా బాధ్ పార్లమెంట్ అభ్యర్థి సీతారామ్ నాయక్ ని గెలిపించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -03 అక్షరం న్యూస్:** లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. లిపెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, భారత ఎన్నికల కమీషన్ 1000 బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అదనంగా కేటాయించిందని, జిల్లాలో రిజర్వులో ఉన్న 1200 బ్యాలెట్ యూనిట్లు కలిపి మొత్తం 2200 బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవిఎం యంత్రాలను కేటాయించడం జరుగు తుందని, మొదటి దశ పూర్తి చేసిన తర్వాత సదరు వివరాలను ఈ.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేసి సాయంత్రం రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపడతామని అన్నారు. అదనపు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ లో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 754 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్ లు, 13 వివి ప్యాట్లు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 770 బ్యాలెట్ యూనిట్లు, 60 కంట్రోల్ యూనిట్ లు, 20 వివి ప్యాట్లు, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు 676 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్ లు, 13 వివి ప్యాట్ యంత్రాలను కేటాయించడం జరిగిందని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు అందించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, ఎన్.ఐ.సి., కలెక్టరేట్ సిబ్బంది అజీమ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలను ఓటుఅడిగే హక్కు బీజేపీ, బిఆర్ఎస్‌కు లేదు

**- ఎమ్మెల్యే మాధవరెడ్డి**





**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్ /మే 3 అక్షరం న్యూస్:** రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపాధి కూలీలకు 400 రూపాయలు చేతి గుర్తుకు ఓటు వేసి ఇందిరమ్మ వారసుడ్ని ప్రధాని చేయాలిలిఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఉపాధి కూలీలను ఓటు అడిగే హక్కు బిజెపి టిఆర్ఎస్ లకు లేదని,పేద ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనినని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట ఇటుకలపల్లి ఆకుల తండా గ్రామాల్లో ఉపాధి కూలీలతో ముచ్చడించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కుమారుడు రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఉపాధి కూలీలకు 400 రూపాయల కూలి గిట్టుబాటు కల్పిస్తుందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీతో పాటు లావాని పట్టా భూములు ఉన్నవారందరికీ పట్టాలు ఇస్తామని నీకు ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పిసిసి సభ్యులు అధికార ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మన గెలుపు చరిత్రలో నిలవాలి..





**- గత ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించారు..**
**- కేసీఆర్ నాయకత్వంలో వందేళ్ల అభివృద్ధిని పదేండ్లలోనే సాధించాం..**
**- బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ**
**- హాజరైన పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ, ఎంపీ వద్దిరాజు**

**ఖమ్మం/ తల్లాడ మే 3 (అక్షరంన్యూస్):** అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రజల ఆశీర్వాదంతో, కార్యకర్తలు, నాయకుల కృషితో నేను సాధించబోయే విజయం చరిత్రలో నిలిచిపోవాలని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని బీఆర్ఎస్ భవన్‌లో కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌ల స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ గెలుపులో కార్యకర్తలదే ప్రధాన పాత్ర అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి గెలుపు సాధించాలని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ సారధ్యంలో కేవలం పదేండ్లలోనే వందేండ్ల అభివృద్ధిని సాధించుకున్నామని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేసిన ఉచిత హామీలు, అమలు వీలుకాని వాగ్దానాలతో ప్రజలు నమ్మి నిలువునా మోసపోయారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా దేశంలో మరెక్కడా లేని విధంగా అనేక బృహత్తర సంక్షేమ పథకాలు అమలుచేశామని నామ అన్నారు. దేశానికే ఆదర్శవంతమైన పథకాలు అమలుచేసిన చరిత్ర ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామని కేవలం ఐదు నెలలల్లోనే గుర్తించారని అన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ, మహిళలలకు రూ.2500లు, కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, తదితర పథకాలన్నీ నీరుగారి పోయాయని అన్నారు. కేసీఆర్ హయాంల రెప్పపాటు కూడా పోని కరెంట్ ప్రస్తుతం కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కాంగ్రెస్‌కు గుణపాఠం కావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తో పలువురు కార్పొరేటర్లు, బి.ఆర్. ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగులకు వృద్ధులకు హెూమ్ ఓటింగ్ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిన రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్





**ఖమ్మం/ వైరా మే 3 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ముందస్తుగా వికలాంగులు వృద్ధులకు హెూమ్ ఓటింగ్ ఎన్నికల ప్రక్రియను రిటర్నింగ్ అధికారి అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు. నియోజకవర్గంలోని వైరా ఏన్కూరు కొనిజర్ల జూలూరుపాడు సింగరేణి ఐదు మండలాలకు ఏడు టీములను సిద్ధం చేసి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. ఓటింగ్ జరిపించేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి పోలీసు భద్రత కల్పించారు ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 295 మంది వయోవృద్ధులు వికలాంగులు గుర్తించడం జరిగిందని తెలిపారు. వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వయోవృద్ధుల ఇంటి వద్ద ఓటింగ్ చేయించేందుకు అధికారులను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు వయోవృద్ధులు వికలాంగులు పోలింగ్ సమయంలో ఇబ్బందులు పడకుండా ఇంటి వద్దకే అధికారులను పంపించి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఓటు హక్కు ఎంతో విలువైనదని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఒక లక్ష 92,600 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని తెలిపారు.

295 మంది 85 సంవత్సరాలు దాటిన వయో వృద్ధులు వికలాంగులను గుర్తించడంతో వారికి ఇంటి వద్ద ఓటింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ భూమిని ఆక్రమించేందుకు కుట్ర...

**- పలుమార్లు కోర్టుకు వెళ్లిన తీర్పు మావైపే..**
**- ఆక్రమణదారులతో ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి..**
**- విలేకరుల సమావేశంలో బాధితుడు వాసిరెడ్డి శ్రీనివాసరావు**



**ఖమ్మం /తల్లాడ మే 3 (అక్షరంన్యూస్)):** తమకు చెందిన రిజిస్ట్రేషన్ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అటువంటి వ్యక్తులు మాపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అటువంటి వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం నగరానికి చెందిన బాధితుడు వాసిరెడ్డి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మా నాన్నగారైన వాసిరెడ్డి నాగేశ్వరరావు 1997లో వెలుగుమట్ల సర్వేనెంబర్ 494లో ఓబుల్ రెడ్డికి చెందిన రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. ఓబుల్ రెడ్డికి ఉన్న మొత్తం 10 ఎకరాల్లో మా కుటుంబం 2 ఎకరములు, కోనా శారద 4 ఎకరములు, మిగిలిన 4 ఎకరములు 2005లో ఓబుల్ రెడ్డి వారసులైన రాములమ్మ, కొండారెడ్డి, వెంకట సుమతి, భారతి ప్లాట్లు చేసి ఐదుగురికి అమ్మేరు. అమ్మే క్రమంలో మాకు తెలియకుండా మేము కొనుగోలు చేసిన రెండెకరాలకు కూడా డిక్లరేషన్ చేసి ఇచ్చారు. 2007లో అనుమోలు భాస్కరరావు, రాంప్రసాద్ అనేవారు అక్రమంగా జిపిఏ పొంది మాభూమిలో కూడా వెంచర్ వేసేందుకు ప్రయత్నించగా కోర్టుకు వెళితే 2013లో మాకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. వారి నుండి మరలా అదే భూమిని చేపూరి సంధ్యారాణి, చేపూరి పద్మలు కొనుగోలు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 2013లో ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొని వస్తే 2019లో కోర్టు కొట్టువేసి మాకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఓబుల్ రెడ్డి వేలిముద్రలు ఫోర్జరీ చేశామని కేసువేసి వేదిస్తే మా డాక్యుమెంట్స్ పరిశీలించి 2017లో మాకు అనుకూలంగా తీర్పు వచ్చింది. మా రెండు ఎకరాల భూమికి ఫెన్సింగ్ వేసిన తొలగిస్తున్నారు. సంధ్యారాణి పద్మల స్వగ్రామం బయ్యారం వారిపై అనేక కేసులు ఉన్నాయని, బీసీలు అయి ఉండి అక్రమ పద్ధతిలో ఎస్సీ సర్టిఫికెట్ తెచ్చుకొని ఎంపీపీగా ఎన్నికైతే కలెక్టర్ ఆ పదవిని రద్దు చేశారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తాసిల్దారును కూడా సస్పెండ్ చేశారు. వారి వలన మా కుటుంబానికి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని, అదేవిధంగా మా భూ పత్రాలు, కోర్టు తీర్పులు పరిశీలించి న్యాయం చేయాలని వేడుకున్నారు. విలేకరుల సమావేశంలో మీగడ వెంకటకృష్ణ, ముళ్ళ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**- సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి జిల్లా ఎస్పీ**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.03 /అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు కొత్తగూడెం రానున్న సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు జరుగనున్న బహిరంగ సభ మరియు సభా ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. హెలిపాడ్, పార్కింగ్ స్థలాలను సందర్శించి పట్టణంలో ట్రాఫిక్ రెగ్యులేషన్ గురించి అధికారులకు కొన్ని సూచనలను చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, సాయి మనోహర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మరియు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో బీజేపీ నాయకుల ఇంటింటా ప్రచారం..




**ఖమ్మం/ తల్లాడ మే 3 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు శుక్రవారం మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండుసార్లు అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని, రిజర్వేషన్లు మార్చే ప్రసక్తేలేదని తెలిపారు. కొంతమంది వీటిపై దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని మానుకోవాలని హితవు పలికారు. కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి తాండ్ర వినోద్ రావు గెలిపిస్తే జిల్లాను అభివృద్ధి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యల్లంకి సుధాకర్, మహిళలు పాల్గొన్నారు..

# ఉచిత కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం...




**ఖమ్మం/ వైరా మే 3 (అక్షరంన్యూస్):**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని బాలికలు ఉన్నంత ప్రాథమిక పాఠశాలలూ వేసవి ఉచిత కరాటే శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి .. భద్రాద్రి మార్షల్ ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కరాటే శిక్షణ కేంద్రాన్ని ఎస్ఐ భాగ్యరాజ్ చేతుల మీదగా ఆఫీసియల్ గా ప్రారంభించారు. అనంతరం ఎస్సై భాగ్యరాజు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని వైరా పట్టణ ప్రాంత ప్రజల బాల బాలికలు విద్యార్థిని విద్యార్థులు లందరూ వినియోగించుకోవాలని కోరారు అదేవిధంగా ఈ ఉచిత కరాటే శిక్షణ ప్రారంభించిన మాస్టర్ రఘు ని ఎస్ఐ అభినందించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలనందు నందు
ఈ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు, ఈ ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో భద్రాచలం తెలంగాణ సీనియర్ కరాటే మాస్టర్ జి. శేఖర్ పాల్గొన్నారు.
శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ ఈ సదా అవకాశాన్ని బాల బాలికలు అందరూ వినియోగించు కోవాలని ఆత్మ ధైర్యాన్ని పెంపొందించు కోవాలని స్పోర్ట్స్ పై అవగాహన కల్పించుకోవాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని వైరా పట్టణ సీనియర్ కరాటే ఇనిస్ట్యూట్ జి. రఘు మాస్టర్ చేతుల మీద కరాటే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది తెలిపారు.

# షెట్కార్ గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం




**మద్నూర్ / మే 03 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మద్నూర్ మండలం లోని మీర్జాపూర్, కెలుర్ , చిన్న శక్కర్గ , పెద్ద శక్కర్గ గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. మద్నూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వార్ సాయిలు (డి. యస్ ) ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ సాహెబ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, సీనియర్ నాయకుడు రామ్ పటేల్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో ప్రచారం నిర్వహించి ఓటర్లను అవగానా కల్పించి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు భారీ మెజారిటీ తో గెల్పించాలని కోరారు. ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రతి విధుల గుండా తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న 6 గ్యారంటీలను ప్రజలకు అవగానా కల్పిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కార్ గెలుపులో భాగస్వామ్యం కావాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు డియస్ ఉపాధి హామీ కూలీలకు , ఇంట్లో ఉన్నటువంటి ఓటర్లకు, యువకులకు, నిరోద్యోగులకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, అమలు చేస్తున్నటువంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల రూపాయల ఉచిత వైద్య సదుపాయాలు, ప్రతి ఇల్లు ప్రకాశంతంగా వెలుతురుతో మెరుసే విధంగా 200 వందల ఉచిత కరెంటు యూనిట్ల ఫ్రీ పథకం, పేద కుటుంబానికి అత్యవసరం అగు గ్యాస్ సిలిండర్ కేవలం 500 రూపాయలకు అమలు పరుస్తున్న పథకాలు ప్రజలకు, ఓటర్లకు తెలియజేస్తూ రాబోయే మే 13 న నిర్వహించే ఎన్నికల ఓటింగ్ ప్రోగ్రాంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రతి గ్రామాల నుండి భారీ మెజారిటీ లతో గెల్పించాలని కోరారు. మండలానికి చెందిన ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ఉమ్మడి మండలాలకు ఇప్పటి వరకు చేసినటువంటి అభివృద్ధి పనులకు దాకలాలు లేవని తెలిపారు. కనీసం ఇక్కడ ప్రాంత ప్రజల యొక్క పిల్లలకు కేంద్ర విద్యాలయం ఇప్పటివరకు తీసుకోరాకుండా ఇక్కడ ప్రాంత పిల్లలు మంచిగా చదవకుండా ఎక్కడ పడ్డ గొంగలి అక్కడనే ఉండే విధంగా పిల్లాల యొక్క భవిష్యత్తు నెలపాలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర, దేశ ప్రజల అన్ని వర్గాల యొక్క ఆశీర్వాదంతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పట్టాలు చేపట్టి దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, వారి యొక్క హక్కులను కల్పించి పాలన ద్వారా విద్య వ్యవస్థలు, వైద్య వ్యవస్థలు, గ్రామీణ రోడ్డు మార్గాలు కల్పించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల యొక్క ఆదరణ, యువత యొక్క అండదండలు ఉండటం తో కాంగ్రెస్ పార్టీ ప్రచారాలు జోరందుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్, వాటానాల్వార్ రమేష్, జావీద్ పటేల్, దేశాయ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈ.వి.ఎం.ల భద్రతలో భాగంగా స్ట్రాంగ్ రూమ్ల వద్ద పటిష్ట బందోబస్తు

**- కౌంటింగ్ రోజు మూడు అంచెల భద్రత ఏర్పాటు**
**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 03 అక్షరం న్యూస్ :** లోక్ సభ ఎన్నికలు-2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధి రామగిరి మండలం లోని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల లో మే 13న జరుగనున్న పోలింగ్ కార్యక్రమం తరువాత కొరకు స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచే ఈ.వి.ఎం.ల రక్షణ మరియు ఎన్నికల తరువాత కౌంటింగ్ రోజు కేంద్రం వద్ద పటిష్టమైన మూడు అంచెల భద్రత ఏర్పాట్లు చేసినట్లు శుక్రవారం రామగుండం కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీనివాస్, పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ,జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, గోదావరిఖని ఎ.సి.పి. రమేష్ మంథని సీఐ వెంకటేశ్వర్లు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...... ఎన్నికల తరువాత కౌంటింగ్ ల సెంటర్ వద్ద భద్ర పరిచే ఈ.వి.ఎం.ల స్ట్రాంగ్ రూమ్ ల భద్రత, కౌంటింగ్ రోజు ల భద్రతలో భాగంగా నియోజక వర్గాల వారిగా బారికేడ్స్ ఏర్పాట్లు , సి.సి. కెమెరాలు ఏర్పాటు, అభ్యర్థులు, ఏజెంట్స్ ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు బందోబస్తు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని సిపి తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు కౌంటింగ్ రోజున ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరుగకుండా మూడు అంచెల భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్లు, కౌంటర్లు, విద్యుత్, ఇంటర్నెట్, త్రాగునీరు,ఫైర్ సెక్యూరిటీ ఏర్పాటు, ఇతరత్రా పూర్తి సదుపాయాలు గురించి చర్చించడం జరిగిందని సిపి తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ మరియు ఆర్టిఐ లీగల్ కన్వీనర్ గా జి .కరుణాకర్ రెడ్డి

**హైదరాబాద్/ మే.03/ అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ మరియు ఆర్టిఐ లీగల్ కన్వీనర్ గా జి .కరుణాకర్ రెడ్డి ని నియమిస్తూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఇన్చార్జి దీపా దాస్ మున్షి జూబ్లీహిల్స్ వారి నివాసంలో నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది జి .కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అనేక రకాల తప్పుడు కేసులు పెట్టడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరఫున అనేక కేసులు వాదించడం జరిగిందని, అంతేకాకుండా డీఎస్సీ ,పిఎస్సి పేపర్



లీకేజ్ , ట్రేడ్ యూనియన్ ఎన్నికలను అడ్డుకున్నందుకు వారి యూనియన్ తరపున కేసులు వాదించడం, తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ జూడో యాత్రను అనుమతించకపోవడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి కేసు వాదించడం జరిగిందని, అంతేకాకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ వలన ఇబ్బందులకు గురవుతున్న రైతుల పక్షాన అనేక కేసులను వాదించడం జరిగిందని, ఇలా నా సేవను గుర్తించి నాకు కాంగ్రెస్ పార్టీ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఏఐసిసి ఇన్చార్జి దీపా దాస్ మున్షి కు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**కరీంనగర్/సైదాపూర్,మే03(అక్షరం న్యూస్):** మండలంలోని గోడిశాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ని భారీ మెజారిటీతో కారు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు బోనగిరి కుమార స్వామి మాట్లాడుతూ.. పార్లమెంట్ లో తెలంగాణ హక్కులు కోసం పోరాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ప్రజల గొంతుక పార్లమెంట్ లో వినపడాలంటే మే13న జరిగే పార్లమెంట్ ఎలక్షన్ లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని గొడిశాల గ్రామంలో ఇంటింటా తిరుగుతూ కరపత్రాలు పంచుతూ గోడ స్టిక్కర్లు అంటిస్తూ ప్రచారం నిర్యహించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ శ్రేణులు కంది రవీందర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ చల్లూరి రాజు,మీడిదొడ్డి,జనార్ధన్, మీడిదొడ్డి నారాయణ,మూల తిరుపతి,గజ్జెల మొండయ్య, మూల వెంకటరజం,చల్లూరి శ్రీధర్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసిలో ఘనంగా జరిగిన ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవం



**జ్యోతి నగర్ మే 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :** ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎన్టిపిసి టౌన్షిప్ లోని గుర్తింపు యూనియన్ కార్యాలయం ఆవరణలో యూనియన్ సెక్రటరీ జనరల్ ఐఎన్టిసి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా జండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 78 సంవత్సరాలుగా భారతదేశంలోని కార్మిక హక్కులు ధ్యేయంగా ఐఎన్టీయూసీ పనిచేస్తుందని బాబార్ అన్నారు. కార్మికులకు అనేక సౌకర్యాలు ఉద్యోగ భద్రత హక్కులు కల్పించింది ఐఎన్టియుసి అని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి యాజమాన్యం మెడలు వంచి కార్మికులకు అండగా నిలిచిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య కందుల స్వామి కార్యదర్శి రాజేశ్వర్ రమేష్ కాసర్ల వెంకటస్వామి మహబూబ అలీ, జ్యోతిక కార్యదర్శి మెరుగు రాజనర్సయ్య పి శ్రీనివాస్ రాజేశం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐటియూ నుంచి ఆర్ సాంబయ్య ఐఐటిసి లో చేరగా ఆయనకు కండవా కప్పి బాబర్ సలీం భాష యూనియన్ లోకి ఆహ్వానించారు.

## కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాలరాజేందర్ రావు గెలుపు కోసం గ్రామశాఖ ఆధ్వర్యంలో గడప గడప ప్రచారం



**కరీంనగర్/సైదాపూర్,మే03(అక్షరం న్యూస్):**మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు.కరీంనగర్ పార్లమెంట్ నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మ్యానిఫెస్టో చదివి వినిపిస్తూ కరపత్రాలు ఇస్తూ ప్రచారం చేశారు హమాలీ కూలీలకు,ఉపాధి హామీ కూలీల మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఇక్కడ గ్రామశాఖ అధ్యక్షులు గొల్లపల్లి యాదగిరి సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మగాని రాజు,కూతురు విద్యాన్ రెడ్డి,గోపగోని నవీన్,పొడిశెట్టి రాజ్ కుమార్,నిర్ల వెంకట్రజం, పైడిపెల్లి రమేష్,గదపాక కార్తీక్,బొల్ల సమ్మయ్య,ఎండి రఫీ,పోలోజు రాజు,వేముల సురేష్,గుజ్జిగ రాజమౌళి, మొలుగురి మొండయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బోనగిరి సందీప్ వేముల సాయి కుమార్ కుమార్,బండారి శరత్ కుమార్,బోనగిరి అనిల్, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నరు.

## ఘనంగా పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 03 అక్షరం న్యూస్:** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో ఘనంగా పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు శుక్రవారం రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలో పత్రికలకు ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సంధర్భంగా పాత్రికేయులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు పివీరావు, బుర్ర తిరుపతి, పొన్నం శ్రీనివాస్, చిందం రమేష్, నల్లూరి లింగయ్య, కాపర్తి వెంకటేష్, చింతం కిరణ్ కుమార్, పోలు మధుకర్, చిలుక సురేష్, సూత్రం శ్రీధర్, ఉట్ల తిరుపతి రెడ్డి, జికె రాజు, జ్యోతుల ప్రవీణ్, దొంతుల మణికంఠ, ఏకు రవీందర్, కాపర్తి అభిలాష్, పాల్గోన్నారు.

## అన్నదానం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది

**పెద్దపల్లి టౌన్ మే 03 అక్షరం న్యూస్:** అన్నదానం చేయడంలో ఎంతో ఆనందాన్ని సంతృప్తి కలుగుతుందని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు



ఈసందర్భంగా పట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా రోగులకు సహాయకులకు 80 మందికి భోజనం పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి దాతగా హరికృష్ణ మెడికల్ మరియు హరనాథ్ ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు ముత్యం అంజలి ప్రవీణ్ దంపతుల వారి సహాయ సహకారములతో దోమకొండ సంధ్యారాణి శ్రీనివాస్ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ మీల్స్ ఆన్ వీల్స్ కన్వీనర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాసే పాల్గొన్నారు.

# అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు అదనపు ఈవీఎం యంత్రాలు తరలింపు

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి, ప్రతినిధి మే -03 అక్షరం న్యూస్:** అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు అదనపు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోనీ ఈవిఎం గోదాం నుండి అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా స్ట్రాంగ్ రూమ్ లకు ఈ.వి.ఎం. తరలింపు కార్యక్రమాన్ని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న నేపథ్యంలో 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, పోలింగ్ నిర్వహణకు గతంలో కేటాయించిన ఈవిఎం యంత్రాలకు అదనంగా మరో 2200 బ్యాలెట్ యూనిట్లు,152 కంట్రోల్ యూనిట్ లు, 46 వి.వి. ప్యాట్లు ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలో 3 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు అదనపు సప్లిమెంటరీ ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, లిరామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కులి కేటాయించిన 676 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్లు, 13 వివిప్యాట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టిటిఎస్, ఎన్టిపిసి స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు. లిమంథని అసెంబ్లీ సెగ్మెంట్ కులి కేటాయించిన 770 బ్యాలెట్ యూనిట్లు, 60 కంట్రోల్ యూనిట్లు, 20 వివిప్యాట్లు జెఎన్టియు కళాశాలలో, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 754 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్లు, 13 వివిప్యాట్లు పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్రపర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓటు వేయడం మీ బాధ్యత.. ఓటు మీ ఆయుధం

**- జమియా మస్జిద్ ఇమాం : ముఫ్తి యాకుబ్**
**- పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ముస్లిం లంతా బాధ్యతగా ప్రచారం చేయాలి**
**- భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడుధాం జమియా మస్జిద్ ఇమాం: ముఫ్తి యాకుబ్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.03/ అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ముస్లిం లంతా ఈ దేశ పౌరులుగా బాధ్యతగా భావించి ప్రచారం చేయాలని జమియా మస్జిద్ ఇమాం ముఫ్తి యాకుబ్ మౌలానా పిలుపునిచ్చారు. శుక్రవారం జమియా మస్జిద్ లో జరిగిన శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా జరిగిన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ ఓటు వేయడం మీ బాధ్యత మాత్రమే కాదని ఇది రాజ్యాంగం కల్పించిన ఆయుధమని , పార్లమెంట్ ఎన్నికల రోజు సెలవు దినం గా పరిగణించి జల్సాలు చేసుకోకుండా బాధ్యతగా ఆ రోజు కుటుంభ సభ్యులను వెంట తీసుకుని వెళ్లి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత మనందరి పై ఉందని , రాంజ్యాంగం కల్పించిన హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ,జిల్లాలో 100 శాతం ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు దేశ పౌరులుగా బాధ్యత తీసుకోవాలన్నారు.



# మోడీ నిరంకుశ పాలనను చరమగీతం పాడుదాం..

**- ఐక్యత తో ఇండియా కూటమిని గెలిపిద్దాం....**
**- నేడు ప్రకాశం స్టేడియం నందు సీఎం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి....**
**- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.03/ అక్షరం న్యూస్:** మోడీ నిరంకుశ పాలనను చరమగీతం పాడుదామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం న స్థానిక కొత్తగూడెంలోని శేషగిరి భవన్ నందు అఖిలపక్షం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు మాట్లాడుతూ .దేశంలో మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోనీ ఎన్ఎండిసి లాంటి మూతపడిన పరిశ్రమలను పునరుద్ధరింప చేయాలని, పాల్వంచ కేటీపీఎస్ నందు ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని, నియోజకవర్గంలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తారని తెలిపారు. నేడు ప్రకాశం స్టేడియం నందు జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, సలిగంటి శ్రీనివాసరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, చారి, బోయిన విజయ్, గిద్దాడ నగేష్,కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, డాక్టర్ శంకర్ నాయక్, నాగ సీతారాములు, జేవీఎస్ చౌదరి, తూము చౌదరి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, నాగేంద్ర త్రివేది ,మసూద్ , రావి రాంబాబు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు గౌస్, సిపిఎం నాయకులు అన్నవరపు సత్యనారాయణ, రమేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ మే 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా చేతి గుర్తుకు భారీ మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం మున్సిపల్ కార్మికులను ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కోరారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ అనిల్ కుమార్, , కార్పొరేటర్ మహంకాళి స్వామి, గోదావరిఖని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్,కార్పొరేటర్ ముస్తఫా, కార్పొరేటర్ పతిపల్లి ఎల్లయ్య,, కార్పొరేటర్ రాజ్ కుమార్,బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రామగుండానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నాం. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేపిస్తాం .పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదు అని విమర్శించారు. 7లక్షల 50 కోట్ల అప్పుచేసి 2లక్షల కోట్ల రూపాయల సంపాదించుకున్నారు. ఫోన్లు ట్యాపింగ్ చేసిన కేసీఆర్, కేటిఆర్ లతో పాటు మిగితా నాయకులకు కవితకు పట్టిన గదే పడుతుంది అని అన్నారు. నేడు గోదావరిఖనికి వస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక వర్గానికి ఏంచేసారని వస్తున్నారు ఎం ఎం మొఖం పెట్టుకొని వస్తున్నారు. కార్మిక వర్గానికి ఈ ప్రాంతానికి ఏం చేశారని మళ్ళీ ఓట్లు అడగడానికి వచ్చారని ప్రశ్నించాలి అని కోరారు.



## డివిజన్‌లోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు: పార్టీలోకి ఆహ్వానించిన దొంతి

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మే 3 అక్షరం న్యూస్:** డివిజన్లోని వివిధ మండలాలలో బి ఆర్ ఎస్ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే దొంతి సమక్షంలో చేరికలు మంగళవారిపేట గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ నుండి 15 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి, అదేవిధంగా చెన్నారావుపేట మండలం, నల్లబెల్లి మండలం కొన్ని గ్రామాలకు చెందిన భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కాపీ పార్టీలోకి ఆహ్వానించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్క అడ్డు వచ్చి బైకు ప్రమాదం: మహిళా మృతి

**కరీంనగర్/సైదాపూర్,మే03(అక్షరం న్యూస్):** కుక్క అడ్డు వచ్చి బైకు ప్రమాదం జరగ్గా గరిగే రమ(54)అనే మహిళా మృతి చెందింది.పోలీసులు,గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మృతురాలి అత్త గరిగె లింగమ్మ రాములపల్లిలో శుక్రవారం చనిపోయిందని తెలియగా,హుజురాబాద్ పట్టణం ఇందిరానగర్ నుండి గరిగె రమ,తన కుమారుడు గరిగె శివకృష్ణ తో బైక్ పై రాములపల్లి కి వెళ్ళే క్రమంలో మండలంలోని ఎలాబోతారం గ్రామంలోని అంబేద్కర్ భవనం వద్ద అకస్మాత్తు గా కుక్క



అడ్డు వచ్చి బైక్ మధ్యలో చేరగా ప్రమాదం జరిగినట్లు,మృతురాలు రమ కి తలకు బలమైన గాయం కావడంతో కుమారుడు శివకృష్ణ 108 లో హుజురాబాద్ దవాఖాన కు తీసుకెళ్ళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు.మృతురాలు భర్త గరిగే చంద్రయ్య పిర్యాదు మేరకు ఎస్ఐ జన్ను ఆరోగ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన్నట్లు తెలిపారు.

## ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- 65వ ఆవిర్భావ దినోత్సవ పతాకాన్ని ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి : షేక్ నాగుల్ మీరా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.03/ అక్షరం న్యూస్:** ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959 మే 3 వ తారీఖున న్యూఢిల్లీలో ఏఐవైఎఫ్ ఆవిర్భవించిందని, ఈ 65 సంవత్సరాల్లో అనేక పోరాటాలు నిర్వహించారని ,18 సంవత్సరాలు వయసు కలిగి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన ఘనత యువజన సంఘానిదేనని, విద్యా ,వైద్యం, ఉపాధి కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఏఐవైఎఫ్ కి ఉందని ఆయన అన్నారు. దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలపై గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు యువత పోరాటాలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దాంట్లో ప్రధాన పాత్ర పోషించాలని, అదేవిధంగా బనేగా పార్లమెంట్లో భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ స్కీంను చట్టంగా అమలు చేయాలని, యువత ఉద్యమ బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఒకవైపు నరేంద్ర మోడీ పాలన మతాల మధ్య కులాల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, నరేంద్ర మోడీని గద్దె దింపే వరకు యువత ప్రధాన పాత్ర పోషించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, సిపిఐ సీనియర్ నాయకులు నెరేళ్ల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కె ఖయ్యూం, ఏఐవైఎఫ్ నాయకులు ఎండి ఇర్ఫాన్ , రసూల్ పాషా, పవన్, చింటూ ఎండి జహీర్ అలీ, లింగేష్ ,రవి, చిరంజీవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- 4696 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుకు దరఖాస్తు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ : ప్రియాంక అల**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.03/ అక్షరం న్యూస్:** 04-05-2024 నుండి 06-05-2024 వరకు పోస్టల్ బ్యాలెట్ హక్కును ఎలక్షన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైతే పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసి ఉన్నారో వారు నియోజకవర్గ కేంద్రాల లో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ నందు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 4696 అని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ హక్కు వినియోగం కొరకు జిల్లాలో 5 ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. పినపాక (110) అసెంబ్లీ నియోజకవర్గం కి గాను ఇందిరా క్రాంతి పథకం, మణుగూరు తాసిల్దార్ ఆఫీస్ పక్కన, ఇల్లందు (111) నియోజకవర్గాని కి తాసిల్దార్ ఆఫీస్ ఇల్లందు, కొత్తగూడెం (117) కి నియోజకవర్గం రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కొత్తగూడెం, అశ్వరావుపేట (118) నియోజకవర్గం కి అగ్రికల్చర్ కాలేజ్ అశ్వరావుపేట, భద్రాచలం (119) నియోజకవర్గం రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ భద్రాచలం ల నందు ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్స్ పంపిణీ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 03 అక్షరం న్యూస్:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఉపాధి హామి కూలీలకు శుక్రవారం పెరుగుతున్న ఉష్ణోగ్రతల ద్రుష్ట వారు డిహైడ్రేషన్ కి గురికాకుండా ఉండేందుకు గ్రామానికి చెందిన రే%శీ%డ్ల శారద కుమారస్వామి దంపతులు వారికి మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేయడం జరిగినది. పెరుగుతున్న ఎండ తీవ్రతను వడదెబ్బ, డిహైడ్రేషన్ బారిన పడకుండా తగు తీసుకోవాలని సూచనలు చేశారు..ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు గ్రామస్తులు ఉన్నారు.

